RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 12	సంచిక : 353	రంగారెడ్డి	సంపాదకులు : ఏలె. పురుషోత్తం	12 బుధవారం,మార్చి,2025	పేజీలు : 4+	₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

అధికారుల మాటలు బేకతర్ చేస్తున్న మంతెన ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ యజమాన్యం

- ఈ రియల్ ఎస్టేట్ దందా వెనకాల అధికార పార్టీ నాయకుని హస్తం ఉందన్న ఆరోపణలు
- ఈ ఫామ్ ల్యాండ్ లోపల ప్రభుత్వ కుంటలు సైతం కబ్జాలకు గురి అయినయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి
- అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదు : ఎం.పీ.ఓ,సునీత

మంతెన ఇన్ఫ్రా రియల్ఎస్టేట్ యజమాన్యం అధికారుల మాటలు వినరా..? ఒకసారి గేట్లు తొలగించిన మళ్లీ తిరిగి పునర్నిర్మానించడం పట్ల అసలు మతలబు ఏమిటి రెండు గ్రామాల మధ్య రాకపోకలకు భంగం కల్పిస్తూ. స్థానిక రైతులను ఇబ్బందులు పెట్టడం ఎందుకు అన్ని పలువురు ముక్కున వేలు వేసుకుంటున్నారు

మేడ్చల్ మార్చ్ 11(నగర నిజం) : మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో గల సర్వేనెంబర్ :- 653, 672, 681,682 663,లలో మంతెన ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ పేరుతో ఫామ్ ల్యాండ్ ని ఏర్పాటు చేశారు నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ నిర్మాణం చేసి దాదాపు 150 నుండి 200 ఎకరాల స్థలానికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి వెంచర్ లోపలికి ప్రవేశించే దారిలో భారీ కమాన్ తో పాటు గేట్లు నిర్మించారు దీంతోపాటుగా లోపల పొలాలు ఉన్న రైతులను వెళ్లనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని స్థానిక రైతులు వాపోయారు గేట్లు మూసివేయడంతో నూతనకల్ శ్రీరంగవరం మధ్యలో రాకపోకలు మూసుకుపోయాయి, దీంతో స్థానిక రైతులు గ్రామస్తులు కలిసి జిల్లా స్థాయి అధికారులకు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో గత సంవత్సరం ఏప్రిల్ 16వ తేదీన అప్పటి ఎం.పీ.ఓ వినూత్న రెడ్డి ఆధ్వర్యంలో గేట్లను తొలగించడం జరిగింది యధావిధిగా రెండు గ్రామాల మధ్య దారులు తెరుచుకోగా రైతులు వాహనదారులు, తమ పట్ల హర్షం వ్యక్తం చేశారు .

మంతెన ఇన్ఫ్రా ఫామ్ ల్యాండ్ లోపల ప్రభుత్వ

కుంటలు సైతం కబ్జాకు గురి అయినయి అన్న ఆరోపణలు

మంతెన ఇన్ఫ్రా ఫామ్ ల్యాండ్ లోపల ప్రభుత్వ కుంటలు సైతం కబ్జాల గురైనయి అని రైతులు ఆరోపిస్తున్నారు ఇట్టి విషయంపై ఇరిగేషన్ శాఖ అధికారులు దృష్టిసరించాలని ప్రభుత్వ కుంటలకు కబ్జాకోరులనుంచి విముక్తి కల్పించాలని పలువురు కోరుతున్నారు

వెంచర్ లోపల ఉన్న రైతుల స్థలాలు తమకే అమ్మాలంటూ ఓ అధికార పార్టీ నాయకుడు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రైతులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు

రైతుల పొలాలను వెంచర్ నిర్వహకులకు అమ్మాలంటూ ఇతరులకు అమ్మితే రోడ్లు బంద్ చేస్తామని ఓ అధికార పార్టీ నాయకుడు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. పృథ్వి రాజు అనే రైతుకు సంబంధించిన సర్వే నెంబర్ 697, వద్ద రోడ్డును తవ్వి నాభూమి లోకి వెళ్లకుండా ఇబంధులకు. పి. బి.ఎస్. వి. సత్యనారాయణ రాజు అనే వ్యక్తి. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, డిపిఓ కు ఫిర్యాదు చేశారు ఫామ్ ల్యాండ్ లో ఏర్పాటు చేసిన దారి గుండా ఇతరుల భూములలోకి వెళ్ళనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు, ఇట్టి విషయంపై డిపిఓ స్పందించి డి ఎల్ పి ఓ ని సదరు వెంచర్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తెలిపారు, ప్రతి విషయంలో విచారణ జరిపి సదరు ఫామ్ ల్యాండ్ నిర్వహకులకు రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా దారికి అడ్డుగా నిర్మించిన అర్చ్ గేట్ల కి సంబంధించిన, రోడ్డు నిర్మాణములకు సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీకి సమర్పించాలని నోటీసులు జారీ చేయగా సదరు వెంచర్ నిర్వాహకుల నుండి నేటి వరకు ఎలాంటి సమాచారం రాకపోవడంతో మండల ఎం.పీ.ఓ

మంతెన ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ కు సంబంధించిన లేఔట్ కాపీ

అధికారులు గేట్లను తొలగిస్తున్న దృశ్యాలు

సునీత ఆధ్వర్యంలో సదరు వెంచర్ కి సంబంధించిన గేట్లను తొలగించారు తిరిగి మళ్లీ పునరావృతం చేస్తే సదరు ఫామ్ ల్యాండ్ కి సంబంధించిన ప్రహరీ గోడతోపాటు ఆర్చ్ ని పూర్తిగా తొలగిస్తామని హెచ్చరించారు ఈ యొక్క కూల్చివేతల కార్యక్రమంలో, నూతన్ కల్ పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, శ్రీరంగావరం పంచాయతీ కార్యదర్శి రమణరెడ్డి, కొనైపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఘటనా స్థలాన్ని చేరుకుని అక్రమ నిర్మాణాలను జెసిబిల ద్వారా తొలగించారు మరల తిరిగి ఏదైనా నిర్మాణాలు చేసినచో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యువత కోసం రాజీవ్ యువ వికాసం

- 2025-26 బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయింపు
- 5లక్షల మంది యువతకు లబ్ధి
- ఒక్కొక్కరికి రూ. 3 లక్షలు చేయూత
- పలు స్వయం ఉపాధి పథకాల అమలు
- 15వ తేదీన విధివిధానాలను ప్రకటిస్తాం
- అదే రోజు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు
- ఏప్రిల్ 6 నుంచి దరఖాస్తుల పరిశీలన.. లబ్ధిదారుల ఎంపిక
- జూన్ 2న తెలంగాణ ఆవిర్భావం రోజున.. లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, మార్చి 11 (నగరనిజం): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతీయువకులకు చేయూతనందించేందుకు 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం ద్వారా 5లక్షల మంది నిరుద్యోగ యువతకు లబ్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.బ్యాంకుల ద్వారా ఒక్కొక్కరికి రూ. 3 లక్షల చొప్పున సాయమందిస్తామని చెప్పారు. ఇందుకోసం 2025-26 బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లను కేటాయిస్తున్నట్లు వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువత స్వయం ఉపాధితో పాటు వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నార న్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారని భట్టి వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు.

బ్యాంకులతో లింకు..

'రాజీవ్ యువ వికాసం' స్కీమ్ పరిధిలోకి కొన్ని స్వయం ఉపాధి పథకాలను తీసుకొస్తామని భట్టి చెప్పారు. 'రాజీవ్ యువ వికాసం' పథకానికి ఈ నెల 15న పూర్తి విధివిధానాలతో ప్రకటిస్తామని, అదే రోజున నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. 'రాజీవ్ యువ వికాసం' కోసం లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవ చ్చని వెల్లడించారు.ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. తెలం గాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు.సాయాన్ని బ్యాంకుల ద్వారా ప్రభుత్వం ఇప్పిస్తుందన్నారు. అయితే ఇందులో ఎంతమేరకు సబ్సిడీ ఉంటుం దనేది విధివిధానాల్లో తెలియజేస్తామన్నారు.

చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి రూ. 540 కోట్లు

వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి రూ. 540 కోట్లు కేటాయించినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు.యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరిస్తామన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15.5 కోట్లు, అదేవిధంగా నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ. 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు.సమావేశం లో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ హరీష్, యూనివర్సిటీ వీసీ సూర్య ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ హైవేను 6 లేన్లుగా పనులు చేపట్టండి

శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మించండి
మామునూరు ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభించండి
కేంద్రమంత్రులు గడ్కరీ, రామ్మోహన్‌నాయుడితో రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి భేటీ

హైదరాబాద్, మార్చి 11 (నగరనిజం): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప లు జాతీయ రహదారులు, రీజినల్ రింగ్ రోడ్డు, విజయవాడ హైవే 6 లేన్ పనులు, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ సహా మామునూరు ఎయిర్‌పోర్టు పనులు త్వరగా చేప ట్టాలని రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు.మంగళవారం ఢిల్లీలో కీలకమైన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని కేంద్రమం త్రులను కలిసి ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రాష్ట్రానికి చెందిన ఎంపీలు, అధికారులు ఉన్నారు.రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర, దక్షిణ భాగాల నిర్మాణం, శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ (ఎన్ హెచ్- 765), పర్వత్‌మాల పథకం కింద 5 రోప్‌వే ప్రాజెక్టుల మంజూ రు, సీఆర్ఐఎఫ్- సేతుబంధు పథకం కింద 12 ప్రాజెక్టుల మంజూరు, ఎన్‌హెచ్- 65 లోని హైదరాబాద్ విజయవాడ విభాగం 6 లేనింగ్ పనులు, ఎన్‌హెచ్-163లోని హైదరాబాద్ మన్నెగూడ విభాగం 4 లేనింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయడం వంటి 5 ప్రధాన అంశాలతో కూడిన అభ్యర్థనలను నితిన్ గడ్కరీకి అందించారు.రీజినల్ రింగ్ రోడ్డుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తొందరగా లభించేలా చూడాలని గడ్కరీని కోరారు. రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన పూర్వపనులు పూర్తిచేసి పనులు ప్రారంభించేలా చూస్తామని ఆయన హామీఇచ్చారు.ఉత్తర భాగా నికి సంబంధించి పీపీపీఏసీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ), క్యాబినెట్ ఆమోదంపై గడ్కరీని కోరారు. ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం, అటవీ అనుమ తులను వేగవంతం చేయాలని అభ్యర్థించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం యొక్క అలై న్‌మెంట్‌ను ఫైనలైజ్ ప్రకటన చేస్తూ.. ఆమో దం తెలపాలని కోమటిరెడ్డి కోరారు.

శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ త్వరగా చేపట్టండి..

హైదరాబాద్-శ్రీశైలం హైవే 187 కి.మీ. రహదారిలో 62 కి.మీ. మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు అంగీకరించాలని విజ్ఞ ప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గుండా వెళ్తుండటంతో.. అటవీ అనుమతుల విషయంలో చొరవ చూపాలన్నారు. శ్రీశైలం ఆలయ దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యం కోసం కేంద్రప్రభుత్వమే హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌ను ప్రతిపాదించిన విషయా న్ని గడ్కరీకి గుర్తుచేశారు.ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్ ప్రగతిలో ఆలస్యం జరగకుండా అనుమతులు మంజూరు చేయాలన్నారు. హైదరాబాద్- నాగర్‌కర్నూలు- కొల్లాపూర్- నంద్యాల మార్గంలో సోమశిల కేబుల్ బ్రిడ్జి టెండర్లు త్వరగా పిలుస్తామని ఈ సందర్భంగా గడ్కరీ తెలిపారు.

పర్వత్‌మాల ప్రాజెక్టులు ఇవ్వండి..

పర్వత్‌మాల పథకం కింద 5 రోప్‌వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని కోమటిరెడ్డి విజ్ఞప్తిచేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి ఆలయానికి 2 కి.మీ., భువనగిరి కోటకు 1 కి.మీ., నల్గొండ పట్టణంలోని హనుమాన్‌కొండ 2 కి.మీ, మంథనిలోని రామగిరి కోట 2కి.మీ, నాగార్జునసాగర్ ఆనకట్ట మీదుగా 5 కి.మీ. నాగార్జునకొండను కలుపుతూ రోప్‌వేలను నిర్మించాలన్నారు. సీఆర్ఐఎఫ్- -సేతుబంధన్ కింద రూ.887.45 కోట్ల 12 రహదారి పనులను మంజూరు చేయాలని సీఎం రేవంత్ లేఖ రాసిన విషయాన్ని గుర్తుచేశారు.

కోటి తలంబ్రాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవం

- మరికల్ లో కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఘనంగా పూజలు

నారాయణపేట,మార్చి 11,(నగరనిజం): భద్రాచల సీతారాముల కళ్యాణం కోటి తలంబ్రాలుశ్రీరామ కోటీ సహకారంతో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో మరికల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు ఆర్యవైశ్య సంఘం మరియు మహిళా సంఘం వారికి కోటి తలంబ్రాల వడ్లపంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణం తలంబ్రాలను కొలిచే కార్యక్రమం మనకు వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యంగా అధ్యక్షుడు మహిళా సంఘం అధ్యక్షురాలు మరియు మహిళలు ఆర్యవైశ్యులు యాదవులు శెట్టిపాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల ప్రగతి విద్య ద్వారానే సాధ్యం:అదనపు కలెక్టర్ పి.అమరేందర్

- దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు:డీఈఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 11 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్ర ఆవరణలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్, అలింకో సంస్థ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ దివ్యాంగులకు మంగళవారం ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. జిల్లాలో 0-18 ఏళ్లలోపు వివిధ లోపాలతో బాధపడుతున్న వారిని గత సంవత్సరం ఆగస్టు నెలలో పరీక్షలు నిర్వహించి 102 మంది దివ్యాగులకు 12 లక్షల రూపాయల వ్యయంతో 233 పరికరాలు పంపిణీ చేశారు. వీటిలో 78 వినికిడి పరికరాలు, 22 చక్రాల కుర్చీలు, 36 సీపీ కుర్చీలు, 16 రొలేటర్స్ 20 చంక కుర్చీలు, 5 బ్రెయిలీ కిట్స్, 2 సుకన్య కేన్ కిట్స్, 93 ఎంఎస్ఐ ఈడీ కిట్స, 9 పుట్ ఆర్థోన్లు పంపిణీ చేశారు.

అనంతరం అదనపు కలెక్టర్ పి అమరేందర్ మాట్లాడుతూ....

దివ్యాంగ చిన్నారులు జీవితంలో ఉన్నత స్థానానికి రావాలంటే కేవలం విద్య ఒక్కటే మార్గ నిర్దేశకం అవుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. దివ్యాంగులకు మంచి విద్యను అందిస్తే వారి భవిష్యత్ స్వర్గధామకంగా మారుతుందని, ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. అంధులైన దివ్యాంగులకు ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వారిని న్యాయమూర్తులుగా ఎంపిక చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 3శాతం రిజర్వేషన్లు ఆయా ప్రభుత్వాలు కల్పించారన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని దివ్యాంగులైన విద్యార్థులను ఉన్నత స్థాయిలో రాణించేందుకు తల్లిదండ్రులతోపాటు ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపునకు సమగ్ర శిక్ష అభియాన్ అందించిన ఉచిత ఉపకరణాలుఎంతో ఉపయోగపడతాయన్నారు. దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థానంలోకి రావడానికి కేవలం చదువుకుంటే సరైన ఆయుధమని తెలిపారు. దివ్యాంగులకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. దివ్యాంగుల్లో ఆత్మైస్థైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. వారు అనుకుంటే ఏదైనా సాధిస్తారని చెప్పారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడు ఉంటుందని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కరిస్తానని చెప్పారు.

ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ....

జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాల పరిధిలో 3180 మంది వివిధరకాల వైకల్యాలు కలిగిన దివ్యాంగ చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వారందరికీ విద్యతోపాటు అవసరమైన వైద్య సదుపాయాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన ఉపాధ్యాయులతో విద్య అందించడంతోపాటు, ప్రతి శనివారం దివ్యాంగ విద్యార్థుల ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆమోదంతో 12 లక్షల రూపాయల వ్యయంతో 102 మంది దివ్యాంగ చిన్నారులకు 233 వివిధ రకాల ఉపకరణాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్యను డిఈఓ సందర్భంగా అభినందించారు. అంతకుముందు కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య మాట్లాడుతూ..జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు చేపట్టిన కార్యక్రమాల వివరాలను అందించే పరికరాలు, నిర్వహించే సేవలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ ను డిఇఓ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, సఖి కోఆర్డినేటర్ సునీత, ప్రత్యేక అవసరాలు ఉపాధ్యాయులు ప్రకాష్, రాఘవేందర్, శ్యామ్, శ్రీలత, రేనమ్మ, వసంత విజయలక్ష్మి విజయ, జయప్రకాష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

7,000 అధికారులు శిక్షణ కోసం 400 శిక్షణా కార్యక్రమాలు

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డా. జి. రమేశ్వర్ రావు వార్షిక శిక్షణా క్యాలెండర్ విడుదల

హైదరాబాద్ / నగరనిజం : ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా) డైరెక్టర్ డా. జి. రమేశ్వర్ రావు మంగళవారం నాడు సీనియర్ అధికారుల సమక్షంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన వార్షిక శిక్షణా కార్యక్రమాల పట్టికను విడుదల చేశారు. అందులో, వాతావరణ మార్పు కేంద్రం, పౌర మరియు రవాణా విభాగం, రూపకల్పన నమూనా విభాగం, పర్యావరణ నిర్వహణ విభాగం, ఉపాధ్యాయుల అభివృద్ధి విభాగం, సమాచార సాంకేతికత విభాగం, నిర్వహణా సాంకేతికత విభాగం, గనుల విభాగం, విద్యుత్ మరియు శక్తి విభాగం, నాణ్యతా ఉత్పత్తి విభాగం, నీటి వనరుల నిర్వహణ విభాగం, ప్రాజెక్ట్ సలహాదారుల విభాగం, ఉన్నత విద్యాలయ విభాగం వంటి విభాగాల్లో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలు ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 వరకు కొనసాగనున్నాయి.

● ఆధునిక సాంకేతికతలతో శిక్షణా కార్యక్రమాలు

ఈ శిక్షణా కార్యక్రమాలు అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అనుసరించి రూపొందించబడ్డాయని డా. రమేశ్వర్ రావు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు ఈ శిక్షణలు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇంజినీరింగ్ నిపుణులు నిరంతరం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అవసరమని, దీనికై సదస్సులు, పనివారు తరగతులు, విద్యా పర్యటనలు, సమావేశాలు, ఈ-కళాశాల విధానాలను ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

● ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల

ఇండియా ఆసియాలో ఇంజినీర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఏకైక సంస్థగా పేరుగాంచిందని డా. రమేశ్వర్ రావు గర్వంగా తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో 400కు పైగా విభిన్న అంశాలు ఉండబోతున్నాయి. వాటిలో భౌగోళిక స్థల పరిష్కారాలు, స్మార్ట్ పట్టణాలు మరియు హరిత భవనాలు, కొండ ప్రాంత నిర్మాణ సవాళ్లు, మూడు నిలువు ముద్రణ ప్రాముఖ్యత, కృత్రిమ మేధస్సు మరియు యంత్ర అధ్యయనం, సైబర్ భద్రత, గుంపుల మధ్య సంఘర్షణ నిర్వహణ, శక్తి మరియు భద్రతా తనిఖీలు, గనుల భూగర్భ శాస్త్రం, విద్యుత్ పంపిణీ సంస్థలలో సమాచార సాంకేతిక పరిష్కారాలు, ఆరు కిరీట హరిత పట్టిక శిక్షణ, సూక్ష్మ సేద్య నిర్వహణలో స్వయంచాలకీకరణ, ఐదు తరగతి వైర్‌లెస్ సాంకేతికత, హరిత హైడ్రోజన్, నగ్నదృశ్య యంత్రాలు వంటి కోర్సులు ఉండనున్నాయి.

● ప్రాజెక్ట్ సలహాదారుల విభాగం %డ% నిర్వహణ కోర్సులు

ఇక ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా ప్రాజెక్ట్ సలహాదారుల విభాగం ద్వారా దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలకు మూడవ పక్ష నాణ్యతా తనిఖీ సేవలను అందించనుంది. అలాగే ఉన్నత విద్యాలయ విభాగం సాంకేతిక విద్యామండలి గుర్తింపు పొందిన నిర్వహణ కోర్సులను అందించడంతో పాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల సహాయాన్ని కూడా అందించనుంది.

● ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా విశేషాలు

1981లో స్థాపితమైన నాటి నుండి, గత 45 సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా సంవత్సరానికి 300 నుండి 400 శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం సుమారు 6,000 నుండి 7,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారు. కేంద్ర విద్యుత్ అధికార సంస్థ, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, శాస్త్ర, సాంకేతిక విభాగం, కేంద్ర జల్ జీవన్ కార్యక్రమం వంటి ప్రభుత్వ సంస్థలకు ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా పరీక్షణా విధాన రూపకల్పన కేంద్రంగా పనిచేస్తోంది. ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా వివిధ విభాగాలు అంతర్జాతీయ ప్రమాణ సంస్థ ధృవీకరణ పత్రాలను పొందడంతో పాటు తొమ్మిది సార్లు గోల్డెన్ మయూర అవార్డులను గెలుచుకున్నాయి. భవిష్యత్తులో మరిన్ని శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇంజినీరింగ్ సిబ్బంది కళాశాల - ఇండియా సహాయపడుతుందని డా. రమేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖాధిపతులు డా. కృష్ణ ప్రసాద్ రావు, డా. వెంకట్ రెడ్డి, డా. చంద్రకళ, డా. పి. శ్రీధర్, డా. సాగర్, డా. పి. రాజారావు, సయ్యద్ అంగర్, డా. భరత్, శ్రీధర్ బాబు, ఎస్. లక్ష్మీ కాంతారావు, కె. జె. అమర్నాథ్, అనిత అగర్వాల్, సాయి కిషోర్, డా. నరేష్, మరియు సీ.హెచ్. తిలక్ పాల్గొన్నారు.

గాజులయ్య తాండ ప్రాథమిక పాఠశాలకు వీగార్డ్ కూలర్ వితరణ చేసిన కర్నె గ్రామ మాజీ ఎంపీటీసీ రాధా దత్తురాం

నారాయణపేట, మార్చి 11, (నగర నిజం):నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని గాజులయ్య తాండ ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ గౌడ్ తన సోదరుడు అయినా మక్తల్ మండలం కర్నె గ్రామ మాజీ ఎంపీటీసీ రాధా దత్తురామ్ వీగార్డ్ కూలర్ ను మరికల్ ఎంపీవో పావని చేతుల మీదుగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు నవీన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మా పాఠశాలకు అడిగిన వెంటనే కాదనకుండా వీగార్డ్ కూలర్ వితరణ చేసిన మా సోదరుడు రాధా దత్తురాంకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల ఐక్యతతో ముందుకు వెళ్లాలి

- ఎడవల్లి లో ముదిరాజులఆత్మీయ సమ్మేళనం
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రిషి కుమార్ ముదిరాజ్

నారాయణపేట, మార్చి 11,(నగరనిజం):నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఊట్కూరు మండలం ఎడవెల్లి గ్రామంలో మన ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేలాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీ నివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు, ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రిషి కుమార్ ముదిరాజ్ హాజరై మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజులు రాజుల వలే ఉండాల్సిన అవశ్యకత ఎంతో ఉందని వెనకబడిన ముదిరాజులందరూ కూడా ఐక్యత ముందుకు వెళ్లాలని బిసి డి లో ఉన్న ముదిరాజులను బీసీ ఏ నాకు మార్చడం కొరకు ప్రతి ఒక్కరు కంకణ బదులుగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్రం మొత్తం కూడా మక్తల్ నియోజకవర్గం వైపు చూస్తుందని ఎందుకంటే మక్తల్ నియోజకవర్గం లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ఎమ్మెల్యే మక్తల్ ఎమ్మెల్యే ఒకటి శ్రీహరి అనే అన్నారు, రాష్ట్రంలో ఉండే ప్రతి ముదిరాజు సామాజిక వర్గం అభ్యున్నతి కొరకు అందరూ ఐక్యతతో పాటు పడదామని పిలుపునిచ్చారు, రాష్ట్ర కమిటీ ఆదేశాలతో ప్రతి గ్రామంలో మండలాల్లో నూతన ముదిరాజ్ కమిటీలను మత్స్య కార్మిక సంఘాలను ఎన్నిక చేయడం జరుగుతుందని గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరు కూడా ఐక్యతతో అందరూ కలిసిమెలిసి కమిటీలను ఎన్నుకోవాలని అన్నారు, ప్రతి కార్యక్రమంలో నవీన్ ముదిరాజ్, మాజీ సర్పంచ్, రామకృష్ణ, ఏడివాలి శ్రీనివాస్, ఆంజనేయులు, రాము వెంకటేష్ , రమేష్ ఆశప్ప శ్రీధర్ తోపాటు ముదిరాజ్ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇప్పిస్తా

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట,మార్చి 11, (నగర నిజం) మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం భూసర్వేలో భాగంగా మక్తల్ నియోజకవర్గం కట్రెవ్ పల్లి గ్రామంలో భూములు కోల్పోతున్న రైతుల దగ్గర మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ డా,,వాకిటి శ్రీహరి మాట్లాడారు.అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తానని కనుక రైతులు సర్వేకు సహకరించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా పేరపల్ల జాతర మహోత్సవాలు

- సందర్శించిన పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి

నారాయణపేట, మార్చి 11,(నగర నిజం): నారాయణపేట జిల్లాలోని పేరుపల్ల గ్రామంలో నిర్వహించిన జాతర మహోత్సవ కార్యక్రమంలో మంగళవారం నాడు నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణికా రెడ్డి సందర్శించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యే చిట్టెం ఫర్నిచర్ రెడ్డికి శాలువాలతో ఘన సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు.

మర్చి 14న ఛలో పిఠాపురం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్యక్రమానికి అత్యధికంగా తరలిరావాలి

కొల్లాపూర్ మార్చి 11 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు బైరపోగు సాంబశివుడు పిలుపునిచ్చారు. పిఠాపురం, చిత్రాడలో జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న ఈ నెల 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బైరపోగు సాంబశివుడు అనంతరం ఆయన మాట్లాడుతూ 12 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు సామాన్యమైన మధ్యతరగతి నాయకత్వం కోసం సామాజిక మార్పు కోసం సమాజంలో ప్రశ్నించే నాయకత్వం కోసం ఎన్నో సవాళ్లను ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ పేద బడుగు బలహీన వర్గాల కోసం జనసేన పార్టీని స్థాపించడం జరిగింది. అలాంటి పార్టీని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బలోపేతం చేసి పార్టీని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ అభిమానులు కోరడం జరిగింది. అలాంటి ఆశయాలు కలిగిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ అలాంటి నాయకుని కాపాడుకోవడం కోసం పవన్ కళ్యాణ్ గారి అభిమానులుగా సమాజాన్ని దేశాన్ని ప్రేమించే వ్యక్తులుగా రాజకీయాలను ప్రక్షాళన చేయాలనుకున్న యువతగా మనందరి పైన ఉందని ఆయన ఈ సందర్భంగా కోరడం జరిగింది. అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి పిఠాపురం లో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు ఎం. డి మహబూబ్ ముకుంద నాయుడు, ఉత్తేజ్, రాజేందర్, కోడిగంటి సాయి, బత్తిని బాలు, మణికంఠ, హనుమంతు, సురేష్, శరత్ గౌడ్, నంద, రాము, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణంలో పాల్గొన్న ధ్వజ స్థంభం దాత గుండ్ల రుక్మిణి రాజు యాదవ్ దంపతులు

అబ్దుల్లాపూర్మెట్ /నగరనిజం: రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలం, చిన్న రావిరాల గ్రామంలో సోమవారం శ్రీ మాణిక్యాంబ సమేత సోమలింగేశ్వర స్వామి అష్టాదశ వార్షిక కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమంలో వివిధ ఆధ్యాత్మిక సేవలతో పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా ధ్వజస్థంభం దాతగా గుండ్ల రుక్మిణి రాజు యాదవ్ దంపతులు పాల్గొని స్వామివారి కృపను పొందారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.

చిన్న రావిరాల గ్రామంలో శ్రీ మాణిక్యాంబ సమేత సోమలింగేశ్వర స్వామి (18 వ) అష్టాదశ వార్షిక కళ్యాణోత్సవం

- భక్తిశ్రద్ధలతో వైభవంగా రథోత్సవం
- భక్తుల హర్షధ్వానాల మధ్య స్వామివారి ఉత్సవం

అబ్దుల్లాపూర్ మెట్ / నగర నిజం : రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, చిన్న రావిరాల గ్రామంలో శ్రీ మాణిక్యాంబ సమేత సోమలింగేశ్వర స్వామి వారి (18 వ) అష్టాదశ వార్షిక కళ్యాణోత్సవం సోమవారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలో వేడుకలు భక్తిభావంతో ప్రారంభమై భక్తుల హర్షధ్వానాల మధ్య స్వామివారి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకుని స్వామివారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత శ్రద్ధాభక్తులతో నిర్వహించగా, భజనలు, వేద మంత్రోచారణలు, మంగళ వాయిద్యాలు గ్రామాన్ని భక్తిమయంగా మార్చాయి.

• భక్తులకు అన్నదానంసేవా కార్యక్రమాలు

కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు మహాప్రసాదాన్ని అందజేస్తూ స్వామివారి కృప కటాక్షాలు అందరికీ కలగాలని ప్రార్థించారు. భక్తులకు సేవలందించేందుకు గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు, యువకులు కృషి చేశారు.

• రథోత్సవం వైభవంగా

మంగళవారం ఉదయం 5 గంటలకు రథోత్సవం ఘనంగా నిర్వహించారు ఉత్సవ రథాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో లాగుతూ "హర హర మహాదేవా", "ఓం నమః శివాయ" నినాదాలతో భక్తి పరవశులయ్యారు. రథోత్సవం గ్రామ వీధుల్లో వైభవంగా సాగిపోగా, స్వామివారి రథాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ విధంగా, భక్తుల ఉత్సాహం, గ్రామ ప్రజల సహకారం, కమిటీ సభ్యుల కృషితో శ్రీ సోమలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ రథోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దంతూరి అనిత మహేందర్ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ కళ్లెం శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జాలిగం వెంకటేశు, మాజీ ఎంపీటీసీ కన్నె మల్లేష్ యాదవ్, కళ్లెం లింగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కోలన్ శేఖర్ రెడ్డి, అబ్బవతి బసవయ్య, పబ్బతి బాలకిషన్ గౌడ్, ఎంకేఎస్ బండారి సత్యనారాయణ, నారెడ్డి లింగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు కడవేరు శ్రీనివాసరావు, గండికోట భాస్కర్, కాకర్ల బాలరాజు, పురోహితులు మాడుగుల నారాయణ శర్మ, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు,నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

ఇన్ముల్ నర్వ గ్రామంలో ఆంజనేయ దేవాలయం ఐదో వార్షికోత్సవం వేడుకల్లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 11 నగర నిజం కొత్తూరు మండలంలోని ఇన్ముల్ నర్వ గ్రామంలో హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శోభ లింగం నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కుర్ర రవి నాయక్, నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,కాంగ్రెస్ నాయకులు రవికుమార్ గుప్తా,ప్రేమ్ కుమార్ నాయక్, బోసు నాయక్, వై బాబు , ప్రేమ్ కుమార్ నాయక్, ఏ రమేష్, నరసింహ, రవీందర్, వెంకటేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆవుల శివశంకర్, జన్మదిన సందర్భంగా ఆశీర్వదించిన ఎమ్మెల్యే శంకర్

షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 11 నగర నిజం నందిగామ మండలం చేగురు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల శివశంకర్ జన్మదిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అనురాధ దంపతుల ఆశీస్సులను తీసుకున్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మంగళ వారం ఉదయం ఎమ్మెల్యే శంకర్ దంపతులకు ఆవుల శంకర్ ,పాదాభివందనం చేసి జన్మదిన సందర్భంగా ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఆవుల శివశంకర్ ను ఆశీర్వదిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు..

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను విస్మరించింది- ప్రభుత్వానికి మహమ్మద్ రసూల్ డిమాండ్ -



ఖమ్మం : మార్చి 11, (నగర నిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని ఖమ్మం పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి మైనార్టీ నేత "షేక్ మహమ్మద్ రసూల్" ఆరోపించారు. తెలంగాణలో 14% ముస్లింలు వున్నా ఒక మంత్రి పదవి లేదు,రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ లేవు ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీ పదవికి మరొకసారి ముస్లింలకు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారు ఉండటం వలన ముస్లిం మైనార్టీలకు పదవులు దక్కకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తెలంగాణలో ఉన్న ముస్లిం మైనార్టీలు ఆలోచించాలని బిజెపి తొత్తులు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారని అది గ్రహించాలని అన్నారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీ నాయకులందరూ ఏకతాటిపైకి రావాలని చెప్పడం జరిగింది

కొనిజర్ల మండలంలో పెద్దగోపతి గ్రామంలో పిల్లల కోసం వ్యక్తిగత పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ఊటుకూరి రంజిత్

ఖమ్మం :మార్చి 11 , (నగరం నిజం బ్యూరో): ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీ లో ప్రజలు ఆరోగ్య కార్యక్రమాలు ఈరోజు పెద్దగోపతి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో రెండు మూడు కేంద్రాలలో ఎన్ వి గిరిజాంబ మరియు నాగేళ్ల అలివేలు మంగమ్మ వారి ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న పెద్దగోపతి ఏ ఎన్ ఎం భూక్య పోలమ్మ మరియు కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ ఈ కార్యక్రమంలో పాల్గొని, పిల్లలకు పరిశుభ్ర కార్యక్రమాన్ని నిర్ణయించిన పిల్లలు భోజనం చేసేటప్పుడు మరియు బయటికి పోయేచ్చేటప్పుడు చేతులు కాళ్లు శుభ్రంగా ఉంచుకోవాలని రోజుకి పదిసార్లు చేతులు హ్యాండ్ వాష్ చేసుకోవాలని వారు తెలిపారు అదేవిధంగా ఇంటి ఆవరణలు ముందు కానీ ఇంట్లో కానీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వేసవికాలంలో చిన్నపిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని త్రాగే మంచినీరు ఎక్కువగా తాగాలని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తడికమల్ల సుశీల ఆశా వర్కర్, డి పద్మ ఆశ అంగనవాడి ఆయాలు మర్రి రాణి, అరికొట్ల జయమ్మ, యాకోబు ఇతరులు మరియు గ్రామ పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

అన్నం సేవా ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమం.

- అన్నం పరబ్రహ్మ స్వరూపిణి

ఖమ్మం : మార్చి11, (నగర నిజం ప్రతినిధి):ఖమ్మం : చి.కడవెండి చక్రధర్ చి.ల.సౌ.హాసిక ల వివాహ మహోత్సవం సందర్భంగా మంగళవారం రోజు డాక్టర్ అన్నం సేవా ఫౌండేషన్ అనాధల ఆశ్రమంలో ఉన్న 250 మందికి మూడు పూటలు ఉదయం మధ్యాహ్నం రాత్రి స్వయంగా ఇంటి దగ్గర వండి పెళ్లి భోజనం విందు తెచ్చి అందరికీ స్వయంగా వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్నం శ్రీనివాసరావు శబరి ప్రముఖ సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ అరుణకుమారి నూనె శశి కుమార్ శ్రీమతి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు .

వైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇచ్చిన మంత్రి

- తెలంగాణ రెవెన్యూ, గనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం : మార్చి 11, (నగర నిజం బ్యూరో): ఖమ్మం జిల్లా వైరా : రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే... స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ.6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్ రైతు భరోసా, రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు, నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ సూతగాని జైపాల్ గుమ్మా రోశయ్య సీతారాములు నర్సిరెడ్డి గోసు మధు వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.లి

ఈ నెల 23న మల్కాజిగిరిలో అవార్డుతో సత్కారం, కార్తీక్ రావుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ఐకాన్ అవార్డుకు ఎంపిక కరణం కార్తీక్ రావు,

షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 12 నగర నిజం కొత్తూరు మండల కేంద్రానికి చెందిన సమాజ సేవకుడు కరణం కార్తీక్ రావు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ఐకాన్ అవార్డుకు ఎంపికైనట్లు అవార్డు నిర్వాహకులు ప్రకటించారు.ఈ అవార్డును ఈ నెల 23 వ తేదీన హైద్రాబాద్ లోని మల్కాజిగిరి లో అవార్డు ను ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కరణం కార్తీక్ రావు సమాజ సేవా కోసం నిరంతరం పని చేసే వ్యక్తి అని మరియు అమ్మ చెస్ అకాడమి పేరుతో అనేక మంది విద్యార్థులకు చదరంగం పైన ఉచితముగా శిక్షణ ఇవ్వటమే కాకుండా గ్రామాభివృద్ధి లో తన వంతు తోడ్పాటును ఇస్తున్నారు. అంతే కాకుండా తన బాల్య మిత్రులకు ఆపదలో సహాయ సహకారాలు అందజేస్తున్నారు.కొత్తూరుకు చెందిన కర్ణం కార్తీక్ కు ఈ అవార్డ్ రావటం పట్ల స్థానికులు అభినందిస్తున్నారు.ఈ అవార్డ్ నాపై బాధ్యత ను పెంచింది సమాజ సేవకుడు కరణం కార్తీక్ రావు.తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ఐకాన్ అవార్డు నాకు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా పని చేస్తానని చెప్పారు.నాకు అన్నీ రకాలుగా ప్రోత్సహిస్తున్న మా కుటుంబ సభ్యులకు, ప్రజలకు,మిత్రులకు, మీడియాకు ఈ అవార్డ్ ను అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.సంస్థ వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇన్ముల్ నర్వ గ్రామంలో హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవం వేడుకల్లో హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,

షాద్నగర్ ప్రతినిధి మార్చి 11 నగర నిజం ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి అన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్. ఎమ్మె సత్యనారాయణ, కొత్తూరు మండలం లోని ఇన్ముల్ నర్వ గ్రామంలో హనుమాన్ దేవాలయ ఐదవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మే సత్యనారాయణ, అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్లు మిట్టు నాయక్,అజయ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీరాములు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు గోపాల్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి,గురంపల్లి శ్రీనివాస్,ఇంద్రసేన రెడ్డి,శివా చారి, ,గణేష్,రవి,మహేష్,సాగర్,హన్మంత్, నర్సిమా,ఫర్హ, జంగయ్య యాదవ్,మహేష్ యాదవ్, మోహన్, చంద్ర మోహన్,కుమ్మరి కుమార్, ఎనం హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఏడాదిలోనే అన్ని రంగాల్లో విఫలం చెందింది రేవంత్ ప్రభుత్వం

- రేవంత్ కు ఢిల్లీ , మోడీ జపం లేనిదే నిద్ర రావడం లేదు
- ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం లేదు
- ముసలి వారి ఉసురు తగలడం ఖాయం
- మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

హైదరాబాద్ మార్చి 11 (నగరనిజం న్యూస్) ఏడాదిలో అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం విఫలం చెందినదన మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విమరశివంచారు. దీనితో ఆయనకు ఢిల్లీ , మోడీ జపం లేనిదే నిద్ర రావడం లేదన్ ఎద్దేవా చేశారు.మంగలవారం నాంపల్లి బిజేపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం భాష రేవంత్ సీఎం హెూదాలో మాట్లాడినట్టు లేదన్నారు. రేవంత్ ది 5డి పాలన (1 డైవర్షన్, 2 డెమాల్యుయేషన్, 3 డిస్ట్రక్షన్, 4 డిసివింగ్, 5 ఢిల్లీ బ్లేమ్) కొనసాగిస్తున్నారన్నారు. గేమ్స్ సిఎం గా రేవంత్ ప్రమాణం చేసి 420 రోజులైంది ఇందులో 40 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రేఢిల్లీలోనే సెక్రటేరియట్ పెట్టుకోవాలన్నారు. రేవంత్ తెలంగాణ కు సీఎం ? ఢిల్లీ కి సీఎం? అని బూర ప్రశ్నించారు.రేవంత్ పై అపనమ్మకంతో ఉన్న కాంగ్రెస్ కాంగ్రెస్ రేవంత్ ను నమ్మట్లేదు ...రేవంత్ కాంగ్రెస్ ను నమ్మాట్లేదు రేవంత్ కాంగ్రెస్ ల మధ్య మధ్య బంధం టామ్ అండ్ జెర్రీ %వీశ్రీ౫% లుగా మీనాక్షి నటరాజన్ ఇచ్చిన లిస్ట్ ఫైనల్ అయ్యిందన్నారు. రియల్ ఎస్టేట్ కోమాలో ఉంది.. రేవంత్ డి పాలన వదిలేసి %౩ (౩తీవ౨అఅశ్రీ౫ఎ, ౩శీ–శీజూవతీ౫అజవ, ౩శీశ్రీశ్రీఖఎశీతీ౫అశీఅ, ౩తీవ౫అజ౫ఎ, ౩శీఎజూఖ౫అశీఅ%) ఫార్ములాతో పాలన ప్రారంభించాలని సూచించారు. సపట్లు కొట్టేవారిని పక్కన పెట్టు సలహాలు ఇచ్చేవారిని పెట్టుకోవాలన్నారు.రేవంత్ తో చర్చకు కిషన్ రెడ్డి అవసరం లేదు ....బూర నర్సయ్య గౌడ్ చాలు ఆయుష్మాన్ భారత్ అమలు చేయడం లేదు రేవంత్ కు ముసలి వారి ఉసురు తగలడం ఖాయం కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్నో ప్రాజెక్టు లు వచ్చాయి.సైన్స్ సిటీ, టెక్స్ టైల్ పార్క్ వంటి కిషన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చారు అని అన్నారు...

తెలంగాణ బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు 10% నిధులు కేటాయించాలి

- నిధుల పర్యవేక్షణ కోసం 'గ్రీన్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలి
- నిధులను ప్రకృతి విపత్తుల నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు కోసం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ కోసం వినియోగించాలి.

హైదరాబాద్ మార్చి 11 (నగరనిజం న్యూస్):తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ఈనెల 12నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో కనీసం 10% నిధులు కేటాయించాలని, ఈ నిధుల వినియోగానికి ఒక ప్రత్యేక 'గ్రీన్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ " వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . ఆదివారం ఆయన మీడియా తో మాట్లాడుతూ. ..ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమతుల్యత కోల్పోవడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు మానవజాతిని కుదిపేస్తున్నాయి. భారీ వర్షపాతం, ఆకస్మిక వడగండ్లు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అరణ్య సంహారం, కాలుష్యం వంటి సమస్యలు పెరిగిపోతున్నాయి. విభిన్న రంగాల నుంచి ప్రకృతికి నష్టం జరుగుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి ఏక గావాక్ష పద్ధతిలా ఈ గ్రీన్ కార్పొరేషన్ ఉపయోగడుతుందని రంగయ్య పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా, ఆ నిధులను సమర్థంగా వినియోగించేందుకు గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని, ఈ కార్పొరేషన్ మానిటరింగ్ తో నిధులను తగిన ప్రదేశాల్లో ఖర్చు చేయవచ్చన్నారు. తరిగిపోతున్న అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు, ఇబ్బంది పెడుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు, పారిశుద్ధ్య ప్రాజెక్టులను అమలు చేయడానికి ఈ నిధులను వినియోగించాలి, ప్రత్యేక హరిత ప్రాజెక్టుల రూపకల్పనతో నగరాలు, పట్టణాల్లో హరిత కవరేజీ పెంచేందుకు ఈ నిధులతో 'గ్రీన్ బెల్ట్' ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు. బడ్జెట్లో నిధులు కేటాయించి పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రభుత్వం చిత్త శుద్ధి చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంగా పదే పదే చెబుతున్న సర్కారు ప్రజా భవిష్యత్, మనుగడలో కీలకమైన పర్యావరణానికి ఆ మేరకు నిధులు కేటాయించడం కనీసధర్మమని రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఆ కేటాయింపులు మిగతా రాష్ట్రాలకు మార్గదర్శిగా ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

బిఆర్ఎస్ మాజీ సీఎం కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 11 నగర నిజం : శాసనసభ మరియు శాసనమండలి సమావేశాల సందర్భంగా సభలలో అనుసరించాల్సిన అంశాలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ గారి అధ్యక్షతన తెలంగాణ బవన్ లో జరిగిన సమావేశంలో పాల్గొన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సిలు.ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ గారి తో మరియు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి తో షాద్ నగర్ నియోజకవర్గ పరిస్థితుల గురుంచి మాట్లాడిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.

నష్టపోయిన రైతును అన్ని విధాలా ఆదుకోవాలి

ఇబ్రహీంపట్నం, మార్చి 11 (నగరనిజం) : అడవి జంతువుల పందుల దాడిలో నష్టపోయిన టమాట తోట రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మొద్దు జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన 1-20 ఎకరాల వ్యవసాయ భూమిలో సోమవారం రాత్రి సమయంలో అడవి జంతువులు పందులు దాడికి నష్టపోయిన టమాట తోటను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇట్లాంటి అడవి జంతువుల నుండి పంటలను కాపాడాలంటే ప్రభుత్వం రైతులకు సోలార్ ఫిన్సింగ్ సబ్సిడీ ద్వారా ఇప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు రైతు లక్ష రూపాయల వరకు నష్టపోవడం జరిగిందన్నారు. వెంటనే ఆ రైతును ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అడవి జంతువుల పట్ల అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరిన్ని తోటలు నష్టపోకుండా చూడాలని అధికారులను కోరారు. రైతుకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండాల శ్రీనివాస్, భాస్కర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి)మార్చి 11. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ముద్దాపూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మహిళలతో కలసి భక్తిశ్రద్ధలతో పోచమ్మ బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముద్దాపూర్ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ లు, కురుమూర్తి గౌడ్, దానయ్య,లింగారెడ్డి,బద్రి. మల్లేశం శ్రీనాథ్ రావు,ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు. వడ్ల కుబేర్.నాయకులు. సాయి రెడ్డి. సొంగ దుర్గయ్య. ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్తలు నాగప్ప,దుర్గయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు అయ్యప్ప స్వామి ఆలయానికి 51,000 విరాళం అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య

షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 11 నగర నిజం నందిగామ మండల పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య రూ. 51,000 విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటారం సుదర్శన్ గౌడ్, దేపల్లి అశోక్ గౌడ్, నవపేట్ శేఖర్ గౌడ్, కుమార్ గౌడ్, నారాయణ, మాదారం నరసింహ గౌడ్, నెట్కో శ్రీను, కృష్ణయ్య గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా నివాళులు

నారాయణపేట,మార్చి 11,(నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో చత్రపతి శంబాజి మహారాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలోని యువకులంతా కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యువక మండలి అధ్యక్షులు గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కోడింగ్ పాఠశాలలో కోడింగ్ ఎక్స్పో కార్యక్రమం

మొయినాబాద్, 11 (నగర నిజం):తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కోడింగ్ పాఠశాల, మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా.మా కోడింగ్ పాఠశాల యందు రాస్ బెర్రీ పై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోడింగ్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దీనికి డిల్లీ నుండి సెంట్రల్ టీమ్ మరియు యుకె డెలిగేట్స్ రిక్ క్రాస్ డైరెక్టర్ ఆఫ్ కరికులం మరియు ఎడ్యుకేటర్ డెవలప్ మెంట్, బెన్ హాల్ సీనియర్ లెర్నింగ్ మేనేజర్, జాన్ విట్స్ లెర్నింగ్ మేనేజర్, పీట్ బెల్ లెర్నింగ్ మేనేజర్ వీరంతా కోడింగ్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల స్థాయి మరియు కరికులం (పాఠ్యప్రణాళిక)ను గురించి చర్చించడం కోసం కోడింగ్ పాఠశాల ను సందర్శించడం జరిగింది.సయ్యద్ ముక్తహర్, రాం కుమార్,అస్రా బేగం, రంజిత అనే కోడింగ్ ఉపాధ్యాయుల సహకారం తో 7,8,9 వ తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థినీ, విద్యార్థులు కోడింగ్ ఎక్స్పో కార్యక్రమం లో21 ప్రాజెక్ట్ లను చేసి ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రాజెక్టులలో ఎడ్యుకేషన్, సేఫ్టీ,రొబొటిక్ గేమ్స్, ఎంటర్టైన్మెంట్, టెక్నాలజీ గేమ్స్, అగ్రికల్చర్, హెల్త్ మరియు సేఫ్టీ, సోషల్ అవేర్ నెస్, సేఫ్టీ మరియు సెక్యూరిటీ, ఎన్విరాన్మెంట్ మరియు టెక్నాలజీ మొదలైన అంశాలపై ప్రాజెక్టులను చేసారు ఈ ప్రాజెక్టులవల్ల విద్యార్థులలో సృజనాత్మకత, సమస్యా పరిష్కారం, విమర్శనాత్మక ఆలోచనాశక్తి, పెరుగుతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.రమాదేవి తెలియజేయడమైనది.

చేవెళ్ల నియోజకవర్గంలో (ఎం ఎన్ సి) జాబ్ మేళాను ప్రారంభించిన ఎం ఎల్ ఏ కాలే యాదయ్య.

మొయినాబాద్,11(నగర నిజం):చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కాలే యాదయ్య గారి ఆధ్వర్యంలో మల్టి నేషనల్ కంపెనీ (ఎం ఎన్ సి) మెగా జాబ్ మేళా (మహిళల)లికార్యక్రమాన్ని ప్రారంభించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య గారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... మహిళలు సమాయాన్ని వృథా చేయకుండా వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.అనంతరం ఈ జాబ్ మేళాలో ఎంపికైన మహిళలకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, కంపెనీ సిబ్బంది మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జర్నలిస్టుల తరుపున 5 లక్షల ప్రమాద భీమా రుసుము చెల్లించిన కార్తీక్ రెడ్డి

మొయినాబాద్ ,11(నగర నిజం):రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రమాద భీమాకు యువ నేత,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి 3 లక్షల చెక్కును అందజేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ తరుపున మంగళవారం జరిగిన జిల్లా మహాసభలో ఈ చెక్ ను యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు దేవుల పల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామనారాయణ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లను జర్నలిస్ట్ నాయకులు,సభ్యులు అభినందించారు. గతంలోను ఈ విధంగా సహకరించి,పలు నియోజకవర్గ పాత్రికేయులకు ప్లాట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తు లోను జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ప్రకటించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

-హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఉద్యమించాలి - దేవులపల్లి అమర్

- మోడీ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమ చట్టాలను తుంగలో తొక్కుతోందని మండిపాటు
- శంకర్ పల్లి ప్రగతి రిసార్ట్స్ వేదికగా కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన టీయూడబ్ల్యూజే జిల్లా ద్వితీయ మహాసభలు
- సభలకు హాజరైన ఐజేయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి, ఐజేయూ నేతలు సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

రాజేంద్రనగర్, మార్చి 11(నగరనిజం ప్రతినిధి):హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఉద్యమించాలని, పోరాటాల తోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఐజేయూ) మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గతంలో ఏర్పాటు చేసిన చట్టాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని దేవులపల్లి అమర్ మండిపడ్డారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పరిధి లోని ప్రగతి రిసార్ట్స్ వేదికగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ద్వితీయ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ మహాసభలో ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ తో పాటు ఐజేయూ నేతలు కల్లూరు సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ తదితర రాష్ట్ర నేతలు పాల్గొని జర్నలిస్టులకు దిశా నిర్దేశం చేశారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడిన దేవులపల్లి అమర్....టీయుడబ్ల్యూజే పోరాటాలకు మారుపేరు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా, పెరుగని పోరాటం చేసే ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే ప్రకటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల నుండి మొదలుకొని, గ్రామీణ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డుల మంజూరు వరకు టీయూడబ్ల్యూజే చేసిన పోరాటం ఎవరూ మర్చిపోరాదన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కొందరు టీయుడబ్ల్యూజే కు తామే అసలైన వారసులమని చెప్పుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని దేవులపల్లి అమర్ గుర్తు చేశారు. మరో వైపు జర్నలిస్టు చట్టాల అమలు విషయంలోకేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను దేవులపల్లి అమర్ తూర్పారబట్టారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన చట్టాలను తుంగలో తొక్కడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవలి కాలంలో మీడియా రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూనే ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు.

పోరాటాల ఖిల్లా.... రంగారెడ్డి జిల్లా

రంగారెడ్డి జిల్లా పోరాటాల ఖిల్లా అని ఐజేయూ నేతలు కల్లూరు సత్యనారాయణ, నరేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సమస్యలపై టీయుడబ్ల్యూజే చేపట్టే ఉద్యమాల్లో రంగారెడ్డి జిల్లా లోని గ్రామీణ ప్రాంత జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని వారు కొనియాడారు.

ఎవరిని పడితే వారిని సభ్యులుగా చేర్చుకోకండి - విరాహత్ అలీ

ఇటీవలి కాలంలో మీడియా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా రంగం ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తరుణంలో సోషల్ మీడియా కొత్త పుంతలు తొక్కుతోందన్నారు. అయితే ఈ ధోరణి మంచి తోపాటు చెడు పరిణామాలకు దారితీస్తోందన్నారు. మీడియా సమావేశాలకు మీడియాను ఆహ్వానించడానికి నాయకులు, అధికారులు భయపడే రోజులు వచ్చాయని విరాహత్ అలీ వాపోయారు. జర్నలిస్టుల పేరుతో యూట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా ముసుగులో కొందరు జనాలను బ్లాక్ మెయిలింగ్ చేస్తూ ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా యూనియన్ లో ఎవరిని పడితే వారిని సభ్యులుగా చేర్చుకోరాదని విరాహత్ అలీ హెచ్చరించారు. సభ్యత్వ నమోదు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ఇందుకోసం అవసరమైతే స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా నిర్ణీత గడువు ప్రకారం తరచూ సమావేశాలు, జిల్లా మహాసభ నిర్వహించుకోవాలని ఆయన జిల్లా బాధ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రామనారాయణ,కోశాధికారి వెంకట్ రెడ్డి, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మాఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్, జిల్లా నేత సలీం పాషా, టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీ చరణ్, ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, కార్యదర్శి మధుసూదన్, సీనియర్ జర్నలిస్టులు వి.రఘుపతి, బొడ్డు మనోహర్, యాదగిరి రెడ్డి, జగన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దామోదర్, సూర్యనారాయణ, టీవీ5 శ్యామ్, మహా న్యూస్ శ్రీకాంత్, వర్కల చందు, ప్రేమ్ కుమార్, లక్ష్మణ్, ప్రభాకర్, చిక్కిరి వెంకట్,మంచర్ల నర్సింగ్ రావు, మన్నే మధు కిరణ్, మహేందర్ గౌడ్, ఠాకూర్ సన్నీ, ఇంద్రసేన, రామకృష్ణ, రవికుమార్ తదితర జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మరియు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ద్వితీయ మహాసభ

మొయినాబాద్, 11 (నగర నిజం):తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మరియు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ వారి జిల్లా ద్వితీయ మహాసభ ప్రగతి రిసార్ట్లో మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఐజెయు మాజీ జాతీయ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కిం గ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు విరాహత్ అలీ భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు, ఈ సంద ర్భంగా ఐజెయు మాజీ అధ్య క్షుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ విలువల తో కూడిన జర్నలిజం అవసరం ఉన్నదని ఆయన అన్నారు, జర్నలిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవ హరి స్తున్న తీరు ఆక్షేపనీయంగా ఉన్నదని ఆయ న అన్నారు, జర్న లిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన దుయ్యబట్టా రు, తెలంగాణ రాష్ట్ర స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ పుట్టగొడుగుల్ల అనేకమంది జర్నలిస్టులమని చెప్పుకొని తిరుగుతూ వ్యవస్థ ను పలుచన పడేస్తున్నారని ఆయన అన్నారు, ఇట్లాంటి వాటిపై జర్నలిస్టులు దృష్టి కేంద్రీకరించ వలసిన అవసరం ఉన్నదని ఆయన పిలుపు నిచ్చారు, భారత రాష్ట్ర సమితి స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు, రాబోయే రోజుల్లో అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టితో ఆలోచన చేసేందుకు బాధ్యత తీసుకొని మీకు అండగా నిలబడతానని ఆయన జర్నలిస్టులకు భరోసా కల్పించారు, జిల్లాలోని జర్నలిస్టులకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా రక్షణకు అవ సర పడిన ప్రీమియమును అందజేసిన భారత రాష్ట్ర సమితి జాతీయ స్పోక్స్ పర్సన్ కార్తీక్ రెడ్డికి జిల్లా కార్యవర్గము కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్య క్రమంలో జాతీయ రాష్ట్ర జిల్లా జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.జిల్లా జర్నలిస్టుల తరుపున 5 లక్షల ప్రమాద భీమా రుసుము చెల్లించిన కార్తీక్ రెడ్డి రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రమాద భీమాకు యువ నేత,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి 3 లక్షల చెక్కును అందజేశారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ తరుపున మంగళవారం జరిగిన జిల్లా మహాసభలో ఈ చెక్ ను యూనియన్ మాజీ జాతీయ అధ్యక్షులు దేవుల పల్లి అమర్,జాతీయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, కోశాధికారి వెంకట్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు విరహత్ అలీ,రామనారాయణ,కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ముఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ తదితరులతో కలిసి ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లను జర్నలిస్ట్ నాయకులు,సభ్యులు అభినందించారు. గతంలోను ఈ విధంగా సహకరించి,పలు నియోజకవర్గ పాత్రికేయులకు ప్లాట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తు లోను జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ప్రకటించారు.

కార్యకర్తలే పార్టీకి బలం..

- ప్రతి కార్యకర్తకు అండగా నిలబడదాం...
- గ్రామ స్థాయిలో నాయకులుగా తయారు చేద్దాం..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం...
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం..
- ప్రతి వాడను అభివృద్ధి చేద్దాం..
- పెండింగ్ పనుల వివరాలు తీసుకొని రండి..
- అసెంబ్లీ పూర్తికాగానే అభివృద్ధి పనులకు ఎస్డిఎఫ్ నిధులు..
- అభివృద్ధికి ప్రభుత్వ యంత్రాంగమంత సహకరించేలా చర్యలు..
- మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, టిపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్..

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11 నగర నిజం :కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి నాయకుడు కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రులు దామోదర రాజనర్సింహ కొండా సురేఖ, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. మంగళవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు,సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఇరువురు స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విరివిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రతి వాడలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సేకరించి తీసుకురావాలని కోరారు. అసెంబ్లీ పూర్తవుగానే ఎస్డిఎఫ్ నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాల పనులను కార్యకర్తలకే కేటాయించేలా ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిలు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని ప్రతి నాయకుడు కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుండాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పించి వారిని నాయకులుగా తయారు చేయాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. నాయకులంతా కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో కి తీసుకెళ్తే ప్రజల మద్దతు లభించి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు - బీఆర్ఎస్ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

- రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల కు స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్టు ద్వారా ప్రమాద బీమా
- మూడు లక్షల ప్రమాద బీమా సొమ్మును టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలో ఇన్సూరెన్స్ అధికారులకు అందజేసిన కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, మార్చి 11(నగరనిజం ప్రతినిధి):రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు తన వంతు కృషి చేస్తానని స్వర్గీయ మాజీ హోంమంత్రి ఇంద్రారెడ్డి తనయుడు,బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ప్రకటించారు. జర్నలిస్టులతో తమ కుటుంబానికి అవినాభావ సంబంధం ఉందని తెలిపిన ఆయన.... వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి ప్రగతి రిసార్ట్స్ వేదికగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభలో కార్తీక్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు స్పందించిన కార్తీక్ రెడ్డి.. దివంగత తన తండ్రి మాజీ హోం మంత్రి ఇంద్రారెడ్డి ట్రస్టు ద్వారా జిల్లాలోని జర్నలిస్టులకు ప్రమాద బీమా సదుపాయం కల్పించడానికి ముందుకు వచ్చారు. ఇందుకు అవసరమైన మూడు లక్షల చెక్కును ఆయన ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, ఐజేయు నేతలు కే.సత్యనారాయణ, వై.నరేందర్ రెడ్డి,టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మఫిసిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ సమక్షంలో ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు అందజేశారు కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడిన కార్తీక్ రెడ్డి... జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడతానని హామీ ఇచ్చారు. జర్నలిస్టు సంఘాల నేతలతో పాటు

జిల్లాకు చెందిన జర్నలిస్టులతో తమ తండ్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి నుండి మొదలుకొని తమ తల్లి సబితా ఇంద్రారెడ్డి వరకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో తమకు తెలుసునని చెప్పారు. ఈ నేపథ్యం లోనే జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేయాలనే లక్ష్యంతో దివంగత తమ తండ్రి స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్టు ద్వారా వారికి 5 లక్షల ప్రమాద బీమా సదుపాయం కల్పించడానికి ముందుకు వచ్చినట్లు కార్తీక్ రెడ్డి వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయించడానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

కార్తీక్ రెడ్డిని అభినందించిన ఐజేయూ,టీయూడబ్ల్యూజే రాష్ట్ర నేతలు

జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడానికి ముందుకు వచ్చిన బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని ఐజేయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, ఐజేయూ జాతీయ నేతలు కల్లూరు సత్యనారాయణ, వై నరేందర్ రెడ్డి తో పాటు టీయుడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యూనియన్ నేత సలీం పాషా అభినందించారు. దివంగత ఇంద్రారెడ్డి తో తనకు సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా దేవులపల్లి అమర్ గుర్తు చేసుకున్నారు. ఇంద్రారెడ్డి తో పాటు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి ఇలా వారి కుటుంబం జర్నలిస్టులతో సత్సంబంధాలు కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు.

కార్తీక్ రెడ్డికి ఘనంగా సన్మానం

5 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడం ద్వారా జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి ముందుకు వచ్చిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, యూనియన్ సీనియర్ నేత సలీం పాషా ఘనంగా సన్మానించారు. ఈ మేరకు జర్నలిస్టుల పక్షాన వారు కార్తీక్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

టీటీడీ దర్శనాలపై ఏపీ సీఎం చంద్రబాబుకి లేఖ రాసిన తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 11 నగరనిజం :తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడి దర్శనం కోసం సిఫార్సు లేఖల వ్యవస్థను తిరిగి తీసుకువచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సురేఖ.చంద్రబాబు నాయకత్వంలో తీసుకున్న ఈ మంచి నిర్ణయానికి తెలంగాణ ప్రజా ప్రతినిధులందరికీ ఉపయోగపడుతుందని, వారందరి తరపున తాను ఏపీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వెల్లడిఅయితే, తెలంగాణ నుండి తిరుమలను సందర్శించే భక్తుల సంఖ్య ఈ మధ్య బాగా పెరిగిందని, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా, తెలుగు ప్రజల భక్తి... ముఖ్యంగా తెలంగాణ ప్రజల భక్తి తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడిపై తగ్గలేదని మంత్రి నొక్కి చెప్పారు.ఇటీవల ఏపీ సర్కారు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం, తెలంగాణకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తిరుపతి దేవుడి దర్శనం కోసం సిఫార్సు లేఖలు ఇవ్వడానికి అనుమతించబడినందుకు తాము సంతోషంగా ఉన్నామని చెప్పారు.అయితే, టీటీడీ అధికారులు గౌరవ ఏపీ ముఖ్యమంత్రి గారి ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదని చంద్రబాబుకి నివేదించారు.దీంతో తెలంగాణ ప్రజాప్రతినిధులు, తిరుమల వేంకటేశ్వరుడి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టీటీడీ అధికారులు తెలంగాణ భక్తులను అనుమతించకపోవడంపై తీవ్ర గందరగోళం నెలకొంటుందని ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి మంత్రి సురేఖ తీసుకెళ్ళారు.ఈ విషయాన్ని వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి, సదరు ఆదేశాలను సక్రమంగా పాటించేలా టిటిడి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో తమరి జోక్యం తెలంగాణకు చెందిన చాలా మంది భక్తులలో ఆనందాన్ని నింపుతుందని నివేదించారు.ఈ విషయమై ఏపీ ముఖ్యమంత్రి సత్వరమే చర్యలు తీసుకోవాలని లేఖలో మంత్రి సురేఖ కోరడం జరిగింది.

వైభవంగా శ్రీ శ్రీ శ్రీ నిర్గుణ నంద హనీమిరెడ్డి ప్రథమ వార్షిక ఆరాధన గురు పూజ మహోత్సవం

నారాయణపేట,మార్చి 11, (నగర నిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మంగళవారం నాడు శ్రీ శ్రీ శ్రీ సద్గురు ప్రథమ వార్షిక ఆరాధన గురు పూజ మహోత్సవ కార్యక్రమం భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శ్రీవారి నిజ సమాధి దగ్గర లవ్ పూజ కార్యక్రమం నిర్వహించారు. గీత పారాయణం, శ్రీవారి ఊరేగింపు, వివిధ గ్రామాల భక్తి బృందం చే నిర్వహించారు. అదేవిధంగా శ్రీవారి పాదక మహా పూజ నిర్వహించారు. సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్మలానంద చారి, తిరుపతయ్య, బ్రహ్మానంద చారి, సత్య రెడ్డి, బంగారు వీరన్న, నారాయణరెడ్డి, బుగ్గారెడ్డి, నారాయణ గౌడ్, సాయన్న, శ్రీకాంత్, వెంకటయ్య, చిన్న హనుమంతు, మొన్నయ్య చార్యులు, వెంకటయ్య, నర్సింలు, సురిటి నాగప్ప, శివయ్య, సుభద్రమ్మ, పుల్లయ్య గౌడ్, రాములు, మల్లేష్ గౌడ్, కరుణాచారి, యాదయ్య, మల్లయ్య, సత్తయ్య చార్యులు, పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గన్ మెన్ రవి కుటుంబాన్ని పరామర్శించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణపేట,మార్చి 11, (నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే గన్ మెన్ రవి కుమార్ తండ్రి నిన్న ఉదయం మరణించగా నేడు గన్ మెన్ కుటుంబాన్ని పరామర్శించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే గారి తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా మంచర్ల శ్రీనివాస్

- జిల్లా కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్
- అధ్యక్షుడిగా శ్రీ చరణ్ రెండోసారి

రాజేంద్రనగర్, మార్చి 11(నగరనిజం ప్రతినిధి):టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా మంచర్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం ఇది రెండవసారి. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి ప్రగతి రిసార్ట్స్ వేదికగా టీయూడబ్ల్యూ రంగారెడ్డి జిల్లా ద్వితీయ మహాసభ జరిగింది. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలకు చెందిన సుమారు 400 మందికి పైగా జర్నలిస్టులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం జిల్లా యూనియన్ కు సంబంధించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బాలరాజ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా టీయూ డబ్ల్యూజే (ఐ జే యు) రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా శ్రీ చరణ్ (ఐ న్యూస్), ప్రధాన కార్యదర్శిగా మంచర్ల శ్రీనివాస్ (టీవీ5), కోశాధికారిగా మధుసూదన్ (టీవీ5) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంచర్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం వరుసగా రెండవసారి కావడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శ్రీనివాస్ ను ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్,బీఆర్ఎస్ యువ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, ఐజేయు జాతీయ నేతలు సత్యనారాయణ, నరేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మఫ్సిల్ కమిటీ చైర్మన్ పేపర్ శ్రీనివాస్ అభినందించారు. అదేవిధంగా జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్, దామోదర్ రెడ్డి, సూర్యనారాయణ, ప్రేమ్ కుమార్, మహా న్యూస్ శ్రీకాంత్, వర్కల చందు, లక్ష్మణ్, ప్రభాకర్, మంచర్ల నర్సింగరావు, మన్నే మధు కిరణ్, బండి వినయ్, టీవీ5 శ్యామ్ తదితరులు సైతం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన శ్రీనివాస్ ను అభినందించారు.

12,000/- తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడిన మెదక్ (పట్టణం జిల్లా) పురపాలక కార్యాలయపు రెవెన్యూ ఇన్స్పెక్టర్-నకిరేకంటి జానయ్య.

మెదక్ బ్యూరో: నగర నిజం: మెదక్ బ్యూరో: ఫిర్యాదుదారునికి తెలిసిన ఒక వ్యక్తికి సంబంధించిన ఓపెన్ ప్లాట్ మ్యుటేషన్ కొరకు చేసుకున్న దరఖాస్తుపై విచారణ నిర్వహించడానికి మరియు మెదక్ టౌన్ మున్సిపల్ కమిషనర్‌కు అట్టి నివేదికను సమర్పించడానికి" అధికారిక అనుకూతను కలుగజేసేందుకు ఫిర్యాదుధారుని నుండి రూ.20,000/- చలంచం డిమాండ్ చేసి రూ.12,000/- తీసుకుంటూ తెలంగాణ చఅనిశా అధికారులకు పట్టుబడిన మెదక్ (పట్టణం జిల్లా) పురపాలక కార్యాలయపు రెవెన్యూ ఇన్స్పెక్టర్-నకిరేకంటి జానయ్య. అని ఏసీబీ అధికారులు ప్రకటనలు తెలిపారు.

పందుల దొంగల ముఠా కేసును చేదించిన ఆత్మకూరు పోలీసులు

- పందుల దొంగతనం కేసులో నలుగురి నిందితుల రిమాండ్
- ఒక బొలేరో వాహనం, 90. వేలు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

వనపర్తి జిల్లా: నగర నిజం వనపర్తి మార్చి-11 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)ఆత్మకూరు పట్టణంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట దగ్గర ఉన్న పందుల షెడ్డుపై ఆకస్మికంగా దాడి చేసి పందుల దొంగతనానికి పాల్పడిన నిందితులను పోలీసులు చాకచక్యంగా గుర్తించి అదుపులోకి తీసుకోని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐ.పీ.ఎస్ తెలిపారు.పరమేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో నీటి వసతి ఉన్నందున చెన్నయ్య అనే వ్యక్తి సెడ్డు వేసుకొని 73 పందులను పెంచుకుంటున్నాడు. అ క్రమంలో తేదీ. 16.02.2025 రోజున ఆత్మకూరు లోని చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి కింద ఉన్న పందులను నేరస్తులు బింగిదొడ్డి అంజి(ఏ 4), మాదిరే మహేష్ (ఏ 8) నందవరం బాలరాజు(ఏ 9) లు ముగ్గురు వచ్చి రెక్కి నిర్వహించారు. అక్కడ పందులు ఉన్నట్లు ఎరుకలి భీమన్న, కందేనతి సుంకన్నలకు సమాచారాన్ని చెరవేశారు. తేది. 17.02.2025 రోజున నేరస్తులు అందరు కలిసి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. ఎరుకలి సిద్దప్ప (ఏ 1) తన బొలెరో వాహనం తీసుకొని సింధానూర్ లో బయలుదేరి మార్గమద్యలో ఎరుకలి అంజి (ఏ 2) ఎరుకలి నాగరాజు ఏ 3ను ఎక్కించుకొని ఎమ్మిగనూర్ కు వచ్చి అక్కడ ఎరుకలి భీమన్న, గుల్లి నాగరాజు, కందేనతి సుంకన్న, మదిరె మహేష్, హెూలిగుంది అంజి లు తేది 17.02.2025 రోజున అందరు కలిసి ఆ రోజు రాత్రి అందజ 01:10 గంటల సమయంలో ఆత్మకూరు లోని పందుల షెడ్డు వద్దకు వచ్చి 30 పందులను బొలెరోలో ఎక్కిస్తుండగా పందుల అరుపులు విని పందుల వద్ద కాపలాగా ఉన్న ఇద్దరు వ్యక్తులు నిద్రలోనుండి లేచి ఎవర్రా మీరు మా పందుల వద్ద ఏం చేస్తున్నారు. అని అరుస్తూ పందుల దగ్గరకు వస్తుండగా అప్పటికే బొలెరో బండిలో ఉన్న నేరస్తులు భీమ హెూలిగొంది అంజి మరియు, సుంకన్న మదిరె మహేష్ , సిరిగెరి నాగరాజు పందుల వద్దకు వస్తున్న ఇద్దరు వ్యక్తుల పైకి బొలెరో బండిలో వాళ్ళ వెంట తెచుకున్న గాజు సీసాలతో, రాళ్ళతో ఇద్దరి పైకి విసరగా ఇద్దరు వ్యక్తులకు కుడా బలమైన గాయాలు అయినాయి. వారి వద్ద ఉన్న సిల్ ఫోన్ లను గుంజుకొని తీసుకొని పోతూ ఫోన్ లను మార్గమద్యలో జూరాల డ్యాం లో పడేసి పందులను తీసుకొని సిద్ధప్ప అందరిని ఎమ్మిగనూర్ నందు వదిలిపెట్టి సిద్ధప్ప (ఏ 1) బెంగుళూరు వెళ్లి 90,000/-రూపాయలకు పందులను అమ్ముకున్నాడు.ఇట్టి నేరస్తులు ఇంతకుముందు వనపర్తి జిల్లా ఏదుట్ల గ్రామం గోపాల్ పేట మండలం, దొడగుంటపల్లి గ్రామం పెద్దమందడి మండలంలో, గద్వాల జిల్లాలో అలంపూర్, శాంతినగర్, ఐజా, కర్నూల్ జిల్లలో మంత్రాలయం, ఎమ్మిగనూర్, నందవరం మాధవరం, కర్ణాటకలో బళ్ళారి, రాయచూర్, మస్కి, హుబ్లి, సిందనూర్ ఏరియాలలో పందుల దొంగతనం చేసినారు.నేరస్తులను పట్టుకున్న విధానం ఎస్పీ వనపర్తి , డీఎస్పీ వనపర్తి పర్యవేక్షణలో ఆత్మకూరు సీఐ,శివకుమార్, అత్మకూరు ఎస్సై,నరేందర్, అమరచింత ఎస్సై,సురేష్, గారి అధ్వర్యంలో వారి సిబ్బంది భీమయ్య, సత్యనారాయణ గౌడ్, పురుషోత్తం, క్రాంతి, మరియు టెక్నికల్ టీం గోవిందు, మురళి ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తేది. 11.03.2025 నాడు ఉదయం అందా 10:00 గంటల సమయలలంలో మళ్ళీ సిద్దప్ప (ఏ 1) యొక్క బొలెరో తీసుకొని హెూలిగుంది అంజి, సిరిగెరి నాగరాజు మరియు బింగిదొడ్డి అంజి అందరు కలుసుకొని దొంగతనం చేయడం కోసం అని అమరచింత వైపు వస్తుండగా మస్తీపూర్ దాటిన తరువాత చౌరస్తాలో పోలీస్ వారు వాహనాల తనిఖీ చేస్తుండగా వారిని గమనించి నేరస్తులు బొలెరో తిప్పుకొని పారిపోతుండగా పోలీసు వారు వారిని కొద్దిదూరం వెంబడించి పట్టుకొని ఇక్కడకు ఆత్మకూర్ సిఐ ఆఫీస్ దగ్గరకు పట్టుకొని వచ్చినారు. తరువాత పోలీస్ వారు అట్టి నేరస్తులను అందరిని వారి స్వాదీనంలోకి తీసుకొని విచారించగా నేరంను ఒప్పుకున్నారు.నిందితుల వివరాలు ఏ-1) సిద్దు ఏ యెరుకలి సిద్దప్ప భజంత్రి తండ్రి దొడ్డ సిద్దప్ప, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: యెరుకలి, పండ్ల వ్యాపారం మరియు పందుల మేత ఇంద్రనగర్ కాలనీ, సిందనూరు గ్రామం మరియు కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా మండలం.-2) యెరుకలి అంజి ఆంజనేయులు తండ్రి లేట్ హన్మంతు, వయస్సు: 20 సంవత్సరాలు, కులం:ఎరుకలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, ఆధోని మండలం హెూలిగొండ గ్రామం.ఏ-3) యెరుకలి నాగరాజు తండ్రి లేట్ దుర్గప్ప, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: యెరుకలి, మేసన్ కర్ణాటక రాష్ట్రం, బళ్లారి జిల్లా, సిరిగుప్ప మండలం సిరియేరి గ్రామం.ఏ-4) యెరుకలి అంజి ఏ ఆంజనేయులు బింగిదొడ్డి అంజి తండ్రి యెరుకలి నర్సిములు, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యెరుకలి, కూలీ మరియు పందుల వ్యాపారం జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామం.ఏ 5. యెరుకల్ భీమన్న భీమా భీముడు తండ్రి వీరేష్, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: యెరుకలి, : సిల్వర్ గూడ్స్ వ్యాపారం, యెమ్మిగనూరు టౌన్, కర్నూలు జిల్లా. ఏ 6. గుల్లి నాగరాజు యార్కల నాగరాజు తండ్రి వై. మద్దిలేటి, వయస్సు: వయస్సు: 30 సంవత్సరాలు, కులం: ఏరుకల, ప్రైవేట్ ఉద్యోగం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, యెమ్మిగనూరు టౌన్, కర్నూలు జిల్లా. ఏ 7. యమ్మిగనూరు మండలం కందనతి గ్రామం కందెనాథ్ సుంకన్న ర/ఓ. (పరారీలో ఉన్నారు) ఏ 8. మదిరె మహేష్ చిరునామా మదిరె గ్రామం కౌతాళం మండలం, కర్నూలు జిల్లా. (పరారీలో ఉన్నారు). ఏ 9. నందవరం బాలరాజు యెరుకుల బాల రాజు తండ్రి యల్లప్ప, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: యెరుకలి, ఓసి: సిల్వర్ గూడ్స్ వ్యాపారం పందుల పెంపకం చిరునామా నందవరం గ్రామం మరియు మండలం. కర్నూలు జిల్లా. ఏ 10. గోనెగండ్ల సతీష్ మరియు యెరుకలి సతీష్ తండ్రి . రంగముని, వయస్సు: 19 సంవత్సరాలు, కులం: యెరుకలి, ఓసి: కూలీ మరియు పందుల పెంపకం చిరునామా గోనెగండ్ల గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా.నిందితుల నుండి స్వాధీన పరచుకున్న డబ్బులు, వస్తువుల వివరములు ,01-బొలెరో వాహనం 90వేల రూపాయలు 3 సెల్ ఫోన్లు పోలీసులు స్వాధీనంలో ఉన్నాయి.ఈ పత్రిక మీడియా సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ, అదనపు ఎస్పీ,ఉమామహేశ్వరరావు,ఆత్మకూరు సీఐ, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై,నరేందర్ , అమరచింత ఎస్సై, సురేష్ ,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

25 ఏళ్లు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు టీయుడబ్ల్యూజే సన్మానం

- సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి
- శ్రీకాంత్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులను అభినందించిన ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్

రాజేంద్రనగర్, మార్చి 11(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జర్నలిజం వృత్తిలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టులను టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఘనంగా సన్మానించింది. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఈ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. మంగళవారం నాడు జిల్లాలోని శంకర్ పల్లి ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన జిల్లా ద్వితీయ మహాసభ సందర్భంగా ఈ మేరకు 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టులను సన్మానించాలని తీర్మానించారు. ఈ మేరకు ఐజేయు మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్, బీఆర్ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో పాటు ఐజేయు జాతీయ నేతలు కే సత్యనారాయణ, వై నరేందర్ రెడ్డిటియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు విరాహత్ అలీ , రామ్ నారాయణ చేతుల మీదుగా జర్నలిస్టులకు ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలో వృత్తిపరంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సీనియర్ జర్నలిస్టులను సన్మానించడం మంచి సంప్రదాయమని ఈ సందర్భంగా దేవులపల్లి అమర్ ప్రశంసించారు. సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన రంగారెడ్డి జిల్లా యూనియన్ అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తో పాటు జిల్లా కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. మన వైపు వృత్తిపరంగా 25 ఏళ్లు పూర్తి చేసుకొని పౌర సన్మానం అందుకున్న జర్నలిస్టులకు దేవులపల్లి అమర్ తో పాటు కే సత్యనారాయణ, వై నరేందర్ రెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, విరాహత్ అలీ, రామ్ నారాయణ, వెంకటరెడ్డి, అనంతుల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

అభివృద్ధి పనుల విషయంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి

- మెదక్ నియోజకవర్గంలో పనులన్నీ వేగవంతం చేసి పూర్తి చేయాలి
- ఏడుపాయలలో ముఖ్యమంత్రి చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

మెదక్ బ్యూరో /నగర నిజం. మెదక్లో అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుమెదక్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు, ప్రజాప్రతినిధుల పరస్పర సహకారంతో ప్రణాళికబద్ధంగా సమన్వయంతో ముందుకు వెళ్ళాలని ఈ విషయంలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం అభివృద్ధి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే ఏడుపాయల ఆలయం వద్ద శాశ్వతంగా ఉండేలా నిర్మాణాల పనులు చేపట్టాలని దీంతో పాటు పంచాయతీరాజ్, అటవీ శాఖ అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో సూచించారు. ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే వెంటనే జిల్లా కలెక్టర్తో పాటు తన దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్య పరిష్కరించానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెదక్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకు పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ పనులను త్వరితగతిన ప్రారంభించడంతో పాటు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువుల సుందరీకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని... అందుకు అవసరమైన ప్రతిపాదనలు అందచేయాల్సిందిగా అధికారులను సమీక్ష సమావేశంలో సూచించారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందేలా చూడాలని... ఈ విషయంలో ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో విద్యుత్తు సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేకంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్లో రూపొందించిన చర్యలను తక్షణమే చేపట్టాలని... ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా... లోఓల్టేజి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. విద్యుత్తు విషయంలో ఒక్క నిమిషం కూడా కరెంట్ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని... అందుకు ఎక్కడెక్కడ అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు అవసరమో ప్రతిపాదనలు తయారు చేసినట్లయితే వెంటనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే రోహిత్ రావు సమీక్ష సమావేశంలో వివరించారు. మెదక్, రామాయంపేట, మున్సిపాలిటీలలో అన్ని గ్రామాల్లో వైకుంఠదామాలు ఉండాలని... ఇప్పటికీ లేనట్లయితే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అందుకు పనులను వేగవంతం చేయాలని ఈ విషయంలో నిధులకు ఎలాంటి కొరతలేదని తెలిపారు. వేసవి కాలం నేపథ్యంలో వాటర్ ట్యాంకులలో క్లోరినేషన్ చేయాలని... గుర్రపుడెక్కలు తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్లానింగ్ నిధుల కింద విద్యాశాఖకు రూ.2 కోట్లు కేటాయించడం జరుగుతుందని ఈ నిధులతో పాఠశాలల్లో అవసరమైన సదుపాయాలు, మౌళిక వసతులు కల్పించి రానున్న విద్యా సంవత్సరానికి ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో మరిన్ని నిధులు అవసరమైతే సైతం మంజూరయ్యేలా చూస్తామని ఎమ్మెల్యే సమీక్ష సమావేశంలో తెలిపారు. మెదక్ నియోజకవర్గంలోని మెదక్, రామాయంపేట మున్సిపాలిటీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని మెడికల్ కళాశాలలో అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని... ప్రస్తుతం ఉన్న సదుపాయాలకు తోడుగా మరిన్ని వసతులు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తాము కృషి చేస్తున్నామని దీనికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు. ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని అభివృద్ధి పర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం పనులు చేపట్టినట్లయితే అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ సమావేశంలో స్పష్టం చేశారు. డీఆర్డీవో శ్రీనివాస్ రావు,, జడ్పీ సీఈవో, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, మున్సిపల్ అధికారులు, జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ బ్యూరో/నగరనిజం: మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. . జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా దివ్యాంగుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణి విశేష స్పందన లభిస్తుందని వారి ద్వారా స్వీకరించిన దరఖాస్తును సత్వర న్యాయం జరిగే దిశగా చర్యలు చేపడతామన్నారు, దివ్యాంగుల వివిధ సమస్యలపై 23 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని తెలిపారు.మానవతా దృక్పథంతో వాటిని త్వరగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

స్థానిక ఎన్నికలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

మెదక్ బ్యూరో/నగర నిజం వచ్చే స్థానిక ఎన్నికలలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ లక్ష సంతకాల సేకరణ చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షురాలు యశోద మాట్లాడుతూ.... వచ్చే స్థానిక ఎన్నికలలో గ్రామపంచాయతీ మున్సిపాలిటీ, మండల పరిషత్ జిల్లా ప్రజా పరిషత్తులలో వికలాంగులకు నామినేట్ చేయాలని, ఆ విధంగా ప్రభుత్వాలు చొరవచూపి ప్రాతినిధ్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 43 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతిలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్, 540 మండల పరిషత్తు, 32 జిల్లా పరిషత్తులు ఉన్నాయన్నారు. వీటిలో ఎక్కడ కూడా ఇప్పటివరకు వికలాంగులను నామినేట్ చేయడం లేదన్నారు. ఇప్పటికే రాజస్థాన్ చతిస్గడ్ లాంటి రాష్ట్రాలు ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసి, చట్టాలు చేసి అమలు చేస్తున్నాయన్నారు. ఇలా భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి వస్తే 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం, 2019 మున్సిపల్ చట్టం సవరణలు చేసి, అమలు చేస్తామన్నారు. వికలాంగులకు నామినేట్ చేయాలని, ఇద్దరూ వికలాంగులను నామినేట్ చేసి, ప్రత్యేక చట్టం తేస్తామన్నారన్నారు. దీంతో వికలాంగులు రాజాధికారంలో వాటా పొందుతారన్నారు. ఆవిధంగా వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరు వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా చట్టం చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జాతీయ హక్కుల వేదిక సంఘం నాయకురాలు కవిత,స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాదులో కేటీఆర్ ని కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



నారాయణపేట, మార్చి 11,(నగర నిజం): తెలంగాణా భవన్ లో బి ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ కేటీఆర్ గారిని ఏమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గారిని మరియు కవితమ్మ గారిని మంగళవారం కలవడం జరిగింది.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా తెలంగాణా భవన్ లో ఏర్పాటు చేసిన, ఏమెల్సి ఏమ్మెల్యే ల దిశా నిర్దేశ మీటింగ్ లో కెసిఆర్ గారితో నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోనిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింలు, కోయిలకొండ పార్టీ నాయకులు రఘు కలవడం జరిగింది.

ముందస్తు పెళ్లిరోజు సందర్భంగా టెన్త్ క్లాస్ స్టూడెంట్స్కు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది

- బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ స్థానికతాజామాజీ సర్పంచ్

మెదక్ బ్యూరో/ నగర నిజం: చేగుంట మండలం చందాయపేట గ్రామంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో జిల్లా పరిషత్ హై స్కూల్ లో టెన్త్ క్లాస్ స్టూడెంట్స్కు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించడం జరిగింది. స్టూడెంట్స్ ఎగ్జామ్స్ బాగా రాసి చందాయిపేట ను జిల్లాలోని మంచి పేరు తేవాలని ఆకాంక్షిస్తూ టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ ను అందరికీ శుభాభివందనాలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి కిషన్ అమ్మఆదర్శకమిటీచైర్మన్ బుడ్డసంతోష.సీనియర్ ఉపాధ్యాయులు అజిత. విట్టల్ రెడ్డి నర్సింలు. సిద్ధ రాములు.బంగారయ్య దామోదర్. వీణ. సౌజన్య. స్వప్న. శ్రీనివాస్. రాములు. సలీం.గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

కవిత్వం రాసేవారికి 'కొత్త సంతకం' కవితా రూపాల ప్రేరణ

- ప్రసిద్ధ కవి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి

హైదరాబాద్ మార్చి 11 (నగరనిజం న్యూస్)'కొత్త సంతకం' కవిత రూపాల దర్పణం అని ప్రసిద్ధ కవి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డిఅన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవిత రూపాలలో కొన్నింటిని కొత్త సంతకంగా పరిచయం చేసిన బొల్లిముంత రమణ కృషి అభినందనీయమని అన్నారు. మానస థియేటర్స్ త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో వెంకటరమణారావు రచించిన 'కొత్త సంతకం' గానసభ కొండవరపు హనుమంతరావు కళావేదికలో ఘనంగా జరిగింది. నేటి నిజం పత్రిక సంపాదకులు బైస దేవదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి కొత్త సంతకం పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవిత్వం రాసేవారికి ఈ కవిత రూపాయలు ప్రేరణ కలిగిస్తాయని ఆసక్తితో రాస్తే కొత్తదనం వెల్లువేస్తుందన్నారు. ఈ సభలో కళావిఎస్ జనార్దన మూర్తి డాక్టర్ నోరు రాజేశ్వరరావు, బి దినేష్ కుమార్, రఘుశ్రీ తదితరులు అతిథులుగా పాల్గొని గ్రంథంలోని ప్రక్రియల గురించి ప్రసంగించారు. బైస దేవదాసు మాట్లాడుతూ బొల్లి ముంత వెంకటరమణ ఇతర దేశాలలోని భిన్న కవితా రూపాలను ప్రక్రియలను పరిచయం చేయడం హర్షనీయమని, దాని బాటలో కొత్త తరం కవులు ఆ ప్రక్రియలో కూడా రచనలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మనకి మామూలుగా తోచే దృశ్యాలు కవికి ఎక్కువగా కనిపిస్తాయని అలిశెట్టి కవిత్వం అలాంటిదే నన్నారు. కార్యక్రమానికి ముందు మల్లారం సిస్టర్ అంజలి అక్షరాలు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. ఈ సందర్భంగా గ్రంథకర్త వెంకటరమణను అతిథులు ఘనంగా సత్కరించారు దైవజ్ఞ శర్మ, శాంతారావు ,జాన్, గ్రంథకర్త తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, రాధాకృష్ణ, తదితరులు సభలో పాల్గొన్నారు రఘు శ్రీ కార్యక్రమాన్ని సమన్వయం గావించారు

చలో పిఠాపురం మార్చ్ 14 న జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ విజయవంతం చేయాలి

- వనపర్తి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కరపత్రిక ఆవిష్కరణ
- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జనసేన పార్టీ యువజన విభాగం అధ్యక్షులు భైరపోగు సాంబశివుడు

వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 11 (ప్రతినిధి ఎ(రమను బాలరాజు)ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని శివాజీ విగ్రహం ఉంది జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం చేపడుతున్న పవన్ కళ్యాణ్ పిఠాపురంలో విజయవంతం చేయాలని అనంతరం ఆయన మాట్లాడుతూ.12 సంవత్సరాల క్రితం శ్రీ పవన్ కళ్యాణ్ గారు సామాన్యమైన మధ్యతరగతి నాయకత్వం కోసం సామాజిక మార్పు కోసం సమాజంలో ప్రశ్నించే నాయకత్వం కోసం ఎన్నో సవాళ్లను ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ పేద బడుగు బలహీన వర్గాల కోసం జనసేన పార్టీని స్థాపించడం జరిగింది. అలాంటి పార్టీని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో బలోపేతం చేసి పార్టీని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని జనసేన పార్టీ నాయకులకు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు కోరడం జరిగింది,అలాంటి ఆశయాలు కలిగిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ గారు అలాంటి నాయకుని కాపాడుకోవడం పవన్ కళ్యాణ్ అభిమానులుగా సమాజాన్ని దేశాన్ని ప్రేమించే వ్యక్తులుగా రాజకీయాలను ప్రక్షాళన చేయాలనుకున్న యువతగా మనందరి పైన ఉందని ఆయన ఈ సందర్భంగా కోరడం జరిగింది. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారుఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు ఎం డి మహబూబ్ , ముకుంద నాయుడు , ఉత్తేజ్ , రాజేందర్ , కోడిగంటి సాయి బత్తిని బాలు మణికంఠ హనుమంతు , సురేష్ , శరత్ గౌడ్ ,నంద ,రాము , గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ వన్ -(1) ఫలితాలలో సత్తా చాటిన కొత్తకోట యువకుడు మండ్ల పవన్ కుమార్

వనపర్తి జిల్లా నగర నిజం మార్చి 11 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు)తెలంగాణ ప్రభుత్వం నిన్న ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాలలో కొత్తకోట పట్టణానికి చెందిన మండ్ల పుష్పలత మండ్ల వెంకటస్వామి వారి కుమారుడు మండ్ల పవన్ కుమార్ 510 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రూప్ వన్ ఉద్యోగం సాధించనున్నారు .మండ్ల వెంకట స్వామి స్వస్థలం కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామం చెందిన వెంకటస్వామి కొత్తకోట పట్టణం లొనే హెడ్ కానిస్టేబుల్ గా , రైటర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు .నిపుణుల అంచనా ప్రకారం పవన్ కుమార్ సాధించిన మార్కులకు అడిషనల్ కలెక్టర్ గా కానీ పోలీస్ డి.యస్.పి గా కానీ ఉద్యోగంలో చేరవచ్చునని అంచనా వేస్తున్నారు .వెంకటస్వామి ని పలువురు మిత్రులు అభినందనలు తెలిపి త్వరలోనే నీ కుమారుడికి సెల్యూట్ కొట్టే సమయం అసన్నమైనదని సరదాగా ఆటపట్టిస్తున్నారు

రంగారెడ్డి జిల్లా టీయుడబ్ల్యూజే అధ్యక్షుడిగా సలీం పాషా

- ప్రధాన కార్యదర్శిగా మేకల సత్యనారాయణ
- నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సభ్యులు

రాజేంద్రనగర్, మార్చి 11(నగరనిజం ప్రతినిధి): టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ సలీం పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల సత్యనారాయణ సైతం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి లోని ప్రగతి రిసార్ట్స్ వేదికగా జరిగిన జిల్లా యూనియన్ ద్వితీయ మహాసభ ఘనంగా జరిగింది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ వచ్చిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికైన నేపథ్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా మహాసభ అనంతరం ఏకగ్రీవంగా కమిటీని అనుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడు స్థానానికి మహమ్మద్ సలీం పాషా ఒక్కడే పోటీ పడడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బాలరాజ్ ప్రకటించారు. మరోవైపు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి పోటా పోటీ నెలకొంది. ప్రస్తుత సిట్టింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తో పాటు మేకల సత్యనారాయణ పోటీపడ్డారు ఇద్దరు ఈ పదవి కోసం పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి ఇద్దరి మధ్యన రాజీ కుదుర్చడంతో చివరి నిమిషంలో ప్రవీణ్ కుమార్ పోటీ నుండి తప్పుకున్నారు. దీంతో మేకల సత్యనారాయణ ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి బాలరాజ్ ప్రకటించారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా యు.సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సలీం పాషాను అభినందించిన జర్నలిస్టులు

టీయుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీకి నూతన అధ్యక్షుడిగా నియమితులైన సలీం పాషా తో పాటు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మేకల సత్యనారాయణ ను రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు సీరియల్ జర్నలిస్టులు అభినందించారు. సీనియర్ జర్నలిస్టులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి (రాష్ట్ర కార్యదర్శి), మంచర్ల శ్రీనివాస్ (ఎలక్ట్రాని మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి), బొడ్డు మనోహర్, దామోదర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, లక్ష్మణ్, వర్కల చందు, ప్రభాకర్, శ్రీకాంత్, చిక్కిరి వెంకటేష్, మంచర్ల నర్సింగ్ రావు, మన్నే మధు కిరణ్, బండి వినయ్, శివ చరణ్ గౌడ్, ఇంద్రసేన తదితరులు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సలీం పాషా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మేకల సత్యనారాయణ, కార్యదర్శి సూర్యనారాయణ ను ఘనంగా సన్మానించి అభినందించారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడతా - అధ్యక్షుడు సలీం పాషా

తనను టీయుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీకి నూతన అధ్యక్షుడి గా ఎన్నుకోవడం పట్ల సలీం పాషా ఆనందం వ్యక్తం చేశారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతతో రంగారెడ్డి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా కృషి చేస్తానని ప్రకటించారు.

ఫార్మా భూ బాధితులకు... ఎర్రజెండా అండ

- ఫార్మా రైతులకు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- రైతులకు ఎకరానికి 500 గజాల స్థలాన్ని కేటాయించాలి
- ఈ నెల 20 న పాదయాత్ర.. 21 న కలెక్టరేట్ ముట్టడి
- ఫోర్త్ సిటీ పేరుతో వేల ఎకరాలు లాక్కునేందుకు ప్రయత్నం
- ఫార్మాసిటీ, ఫ్యూచర్ సిటీల భూసేకరణ వెంటనే ఆపాలి
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోర్త్ సిటీకి భూములు ఇవ్వకండి
- ఎన్ని పరిశ్రమలు వచ్చినా.. రైతులకేమి ఉపయోగం ?
- 2013 భూ సేకరణ చట్టం ప్రకారం హక్కులు కల్పించాలి
- నిషేధిత జాబితా నుండి పేర్లను వెంటనే తొలగించాలి
- ఫార్మాసిటీపై ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ

.కురుమిద్దలో ఫార్మాసిటీ భూ బాధితులతో సదస్సు

ఇబ్రహీంపట్నం, మార్చి 11 (నగరనిజం) : ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఫార్మాసిటీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలన్నారు. ఫార్మాసిటీ కోసం రైతుల ఆమోదం లేకుండా స్వీకరించే భూములను తిరిగి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీనా.. ఫ్యూచర్ సిటీనా ఏదో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఫార్మాసిటీ భూ బాధితుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు... ఫార్మా భూ సేకరణ 2016లో దాదాపు 19300 ఎకరాలు తీసుకున్నారన్నారు. పట్టా భూమికి రూ.12, లక్షలు, అసెంటెడ్ భూమికి రూ.7 లక్షల 45 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులందరికీ మూడింతలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు హక్కులను కల్పించాలన్నారు. నిషేధిత జాబితా నుండి రైతుల పేర్లను తొలగించాలన్నారు. రైతుబంధు, రైతుబీమా, రైతు రుణమాఫీ పథకాలు అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి, నేడు ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటూ మాయమాటలు చెబుతుందని అన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారూ. భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 121 గజాల స్థలాన్ని బదులు, 500 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫార్మాలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరిపించాలన్నారు. బలవంతపు భూ సేకరణ వెంటనే ఆపాలన్నారు. ఫోర్త్ సిటీ పేరుతో దాదాపు 1 లక్ష 80 వేల ఎకరాలు లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. సేకరించిన భూములను బడా పారిశ్రామిక కార్పొరేట్ శక్తులకు అమ్ముకునేందుకు చూస్తోందని మండిపడ్డారు. వెంటనే భూ సేకరణ ఆపాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జోక్యం చేసుకొని ఫార్మా రైతులకు అండగా నిలవాలన్నారు. రైతులతో పెట్టుకున్న ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఫార్మాసిటీ రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలవాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఫార్మాసిటీని రద్దు చేయాలన్నారు. ఈ నెల 20న ఫార్మా గ్రామాల నుంచి పాదయాత్ర ప్రారంభించి, 21న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ఫార్మా భూ బాధితులతో కలిసి ముట్టడిస్తామని ప్రకటించారు. ఆలోగా కలెక్టర్ జోక్యం చేసుకొని, రైతులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అలాంటి పోరాటంలో రైతులంతా కలిసిరావాలని, పెద్ద ఎత్తున అండదండలు ఇవ్వాలని కోరారు. ఫార్మాసిటీని రద్దు చేసేంత వరకు రైతులతో కలిసి పోరాడుతామని చెప్పారు. ఫార్మా భూ బాధితులకు ఎర్రజెండా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బాక రామచందర్, మండల కార్యదర్శ ఆల్లంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు, పెరుమండ్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, అల్లంపల్లి జంగయ్య, అడ్వకేట్ అరుణ్ కుమార్, మండల కమిటీ సభ్యులు దంతుక పెద్దయ్య, కావలి జగన్, పిరటి వెంకటయ్య, తావునాయక్, విప్లవ్ కుమార్, బాలరాజు, ఫార్మా వ్యతిరేక కమిటీ సభ్యులు కుందారపు నారాయణ, సీపీఐ(ఎం) నాయకులు పి.పౌలు, మడ్డి సురేష్, పాల గోవర్ధన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అద్దంకి దయాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుడు సంజయ్ గౌడ్

నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 11:::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామ తెలంగాణ ఉద్యమకారుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అద్దంకి దయాకర్ అన్న ను అసెంబ్లీ హాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న అక్రమకేసులను వెంటనే తొలగించాలని, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఉద్యమకారుల సంక్షేమం గురించి ఆలోచించాలని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.

' విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ '

ఇబ్రహీంపట్నం, మార్చి 11 (నగరనిజం) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులకు యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పరీక్ష సామాగ్రిని మంగళవారం అందజేశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి..ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉత్తమ ఫలితాలపై విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, పీఈటీ సుశీల, ఉపాధ్యాయ బృందం, యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు కృష్ణ, రాజేందర్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ లో వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజ్ డీఎస్టీ - ఎన్ సి ఎస్ టిసి చిల్డ్రన్ ఔట్ రిచ్ ప్రోగ్రాం

- నర్కూడ, శంషాబాద్, రాజేంద్రనగర్ హై స్కూల్ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం పై శిక్షణ
- అద్భుత అవకాశాన్ని కల్పించిన డి.ఎస్.టి-ఎన్సీఎస్టీసికి వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల కృతజ్ఞతలు
- భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను ప్రేరేపిస్తామన్న వర్ధమాన్ కాలేజ్ ప్రిన్సిపాల్ జేవీఆర్.రవీంద్ర

రాజేంద్రనగర్, మార్చి 11(నగరనిజం ప్రతినిధి):పాఠశాల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండలం లోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డీఎస్టీ – ఎన్సిఎస్టిసి చిల్డ్రన్స్ ఔట్ రిచ్ ప్రోగ్రాం ను విజయవంతంగా నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ, శంషాబాద్ లోని జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు రాజేంద్రనగర్ హై స్కూల్ సాంకేతిక విద్య, నైపుణ్యం పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం మరియు శాస్త్ర సాంకేతిక శాఖ (డి.ఎస్.టి), ఎన్ సి ఎస్ టి సి డివిజన్ సహకారంతో ఈ ప్రోగ్రాం ను నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో అనుభవజ్ఞులైన 15 మంది నిపుణుల ద్వారా 23 మంది విద్యార్థి ప్రాజెక్టు మెంటర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మేరకు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ మురుగా పెరుమాళ్, డాక్టర్ ఎన్ కరుప్పయ్య (సిఓ-పీ1-1), డాక్టర్ సి.పద్విని (సీఓ-పి1-2), ఎన్. శ్రీనివాస్ (సిఓ- పి1-3), డాక్టర్ ఎస్. హరిహరన్ (ప్రోగ్రాం సమన్వయకర్త), డాక్టర్ జె.కృష్ణ చైతన్య(ప్రోగ్రాం కన్వీనర్) తో పాటు వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జేవిఆర్ రవీంద్ర తదితర నిపుణుల సారధ్యంలో చిల్డ్రన్ ఔట్ రిచ్ ప్రోగ్రాంను దిగ్విజయవంతంగా పూర్తి చేశారు. పాఠశాల దశ నుండే విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాన్ని పరిచయం చేయాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం శాస్త్ర మరియు సాంకేతిక శాఖ, (డి.ఎస్.టి) ఎన్సిఎస్టిసి సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. శంషాబాద్ రాజేంద్రనగర్ ప్రాంతాల్లో నాలుగు దశలుగా నిర్వహించిన కార్యక్రమంలో దాదాపు 655 మంది విద్యార్థులకు కంప్యూటర్ ఫండమెంటల్స్, వెబ్ డెవలప్మెంట్ తో పాటు బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అదేవిధంగా ప్రాక్టికల్ ట్రైనింగ్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై బూట్ క్యాంప్, లైవ్ ల్యాబ్ విజిట్ ల తో పాటు ప్రాజెక్ట్ డెమో స్టేషన్లు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు ద్వారా శంషాబాద్, నర్కూడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు అత్యధిక సాంకేతిక నైపుణ్యాలను అందించడం జరిగింది. అదేవిధంగా శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణల తో పాటు శాస్త్రీయ రంగంపై ఆసక్తిని పెంపొందించుకునేలా విద్యార్థులను ప్రేరేపించారు. అద్భుత కార్యక్రమం ద్వారా స్కూల్ విద్యార్థులకు ఔట్ రిచ్ ప్రోగ్రాం నిర్వహించే అవకాశం కల్పించిన డిఎస్టీ –ఎన్సీఎస్టిసి కి వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు చెప్పింది. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విద్యపై మరింత బంతి విద్యార్థులకు ప్రేరణ కల్పిస్తామని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రకటించింది

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE